


# అక్షర విజేత

తెలుగు జాతీయ దినపత్రిక

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 208 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 06 శుక్రవారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

# సెప్టెంబర్ టెన్షన్?



"హైదరాబాద్‌లో వచ్చిన ఉపద్రవాలు చాలా వరకు సెప్టెంబర్‌లోనే వస్తుండటం.. నగరవాసుల్లో భయానికి కారణవుతున్నాయి. 1908వ సంవత్సరంలో భాగ్యనగరంలో ఉన్న మూసీ నది మహోగ్రరూపం దాల్చడంతో.. నగరంలోని సగభాగం తుడిచిపెట్టుకుపోవటం ఇప్పటికీ నగరవాసులను భయపెడుతూనే ఉంటుంది. ఆ వరదలు కూడా సెప్టెంబర్ నెలలోనే రావటం గమనార్హం. ఈ క్రమంలోనే.. 2000, 2016 సంవత్సరాల్లోనూ సెంప్టెంబర్ నెలలో కుండపోత వర్షాలు హైదరాబాద్ నగరాన్ని అతలాకుతలం చేశాయి"

## బిక్కుమంటూ బతుకీడిస్తున్న నగరవాసులు

## సెప్టెంబర్ మాసం నగర చరిత్రలో బీకర అనుభవం

## బీభత్సాలకు మహానగరమే సాక్షి

## భయపెడుతున్న నాటి ఆనవాళ్లు

## వరణుడు, సెప్టెంబర్ సెంటిమెంట్‌తో వణుకుతున్న హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 5, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తు న్నాయి. ఎడతెరపిలేని వర్షాలతో జన జీవనం అస్తవ్యస్థమవుతోంది. ఇప్పటికే చాలా ప్రాంతాలు జలమయ మయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్ని మునిగిపోయి.. ఇళ్లల్లోకి నీరు వచ్చేశాయి. ఇక.. హైద రాబాద్ నగరంలోని చాలా ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. అయితే.. ఈరోజు నుంచి సెప్టెంబర్ నెల మొదలవుతున్న నేపథ్యంలో.. హైదరా బాద్ ప్రజలు గజగజా వణికిపోతున్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ మాసం వచ్చిందంటే చాలు ప్రాణాలుఅరచేతిలో పెట్టుకుని బతుకులు వెల్లదీస్తున్న నగరవాసులకు..

మిగతా 2లో

# భారీ ఎన్‌కౌంటర్..

## ఆరుగురు మావోయిస్టులు మృతి

## మృతుల్లో దళ కమాండర్ లచ్చన్న

## పెద్ద ఎత్తున మారణాయుధాల స్వాధీనం



కరకగూడెం మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామ శివారులు మావోయిస్టులకు, పోలీసులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందిన వారిని లచ్చన్న దళ సభ్యులుగా పోలీసులు నిర్ధారించారు.

2

# కొణతం దిలీప్ అరెస్ట్



తెలంగాణా డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కొంతకాలం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంపై, సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.

2

# ఏఐ అంతర్జాతీయ కేంద్రంగా హైదరాబాద్

## ఫోర్త్ సిటీలో 200 ఎకరాల్లో ఏఐసిటీ ఏర్పాటు

## 26 సంస్థలతో ఒప్పందాలు

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు

2




ఏఐ అంతర్జాతీయ కేంద్రంగా హైదరాబాద్ హైదరాబాద్ నగరాన్ని కృత్రిమ మేధస్సు(ఏఐ)కి అంతర్జాతీయ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అందులో భాగంగానే తమ ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న ఫోర్త్ సిటీలో ఏఐ కార్యకలాపాల కోసం 200 ఎకరాలను కేటాయించిందని చెప్పారు.

# చందాదారులకు డిపాజిట్లు చెల్లించారా?

## మార్గదర్శిపై పత్రికల్లో యాడ్స్ ఇవ్వండి: హైకోర్టు



చందాదారులకు డిపాజిట్లు చెల్లించారా? మార్గదర్శి ఫైనాన్షియర్స్ యాజమాన్యం తమ చందాదారులందరికీ డిపాజిట్ల తాలూకు నగదు తిరిగి చెల్లించిందో లేదో, ఎవరికైనా ఎగవేసిందో లేదో తెలుసుకునేందుకు వీలుగా తెలుగు, ఇంగ్లిష్, హిందీ పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది.

2

# బడి ...గుడి రెండు సమానమే.

## ఉపాధ్యాయులు పట్టుదలతో పని చేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను తయారు చేయవచ్చు.

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.





అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :

బడి ... గుడి రెండు సమానమే అని, ఉపాధ్యాయులు పట్టుదలతో పని చేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను అందించ వచ్చని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గండమోని మైసయ్య ఫంక్షన్ హాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురువులు దేవునితో సమానమని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ప్రస్తుత సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. తనకు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినప్పుడు దేవాలయాలను సందర్శించిన అనుభూతి కలుగుతుందని అన్నారు. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు కనిపిస్తున్నాయని, కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉన్నదని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మారాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు టీచర్లు తమ సొంత పిల్లలతో సమానంగా విద్యార్థులను, చదివించాలని, టీచర్లు పట్టదలతో పనిచేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను అందించ వచ్చని అన్నారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు జిల్లా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యావ్యవస్థ అభివృద్ధికి తనవంతు కృషిలో భాగంగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలతో పాటు, ఇటీవల బొట్టు గూడ పాఠశాలను ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ నిధులతో

మిగతా 2లో

# నగరంలో దంచికొట్టిన వాన

## తీవ్ర అవస్థలు పడ్డ వాహనదారులు



2

## కొణతం దిలీప్ అరెస్ట్

హైదరాబాద్ : తెలంగాణా డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కొంతకాలం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంపై, సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. కాగా, కొణతం దిలీప్ అరెస్టును బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఆయనకు ఎందుకు అరెస్టు చేశారు..? ఏ కేసులో అరెస్టు చేయాల్సి వచ్చిందో చెప్పాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ జగదీశ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పటోళ్ల కార్తీక్ రెడ్డి, మన్నె క్రిశాంక్, సతీశ్ రెడ్డి, వాసుదేవ రెడ్డితో పాటు పలువురు నాయకులు బషీర్‌బాగ్‌లోని సిసిఎస్ కార్యాలయానికి వెళ్లారు. కొణతం దిలీప్‌కు ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని వారు పోలీసులను అడిగారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతోనే అతణ్ని అక్రమంగా అరెస్టు చేశారని జగదీశ్‌రెడ్డి దుయ్యబట్టారు. దిలీప్ వల్ల శాంతిభద్రతలకు ఎక్కడ భంగం జరిగిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## బడి ... గుడి రెండు సమానమే.

నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతే కాకుండా నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల్ని ప్రయోజకుల్ని చేసేందుకు అనేక కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన కవి, రచయిత, రాజ్యసభ సభ్యులు కోడూరి విశ్వవిజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులుగా మారాల్సిన అవసరం ఉందని అన్నారు."నేను నుండి మన" అనే మనస్తత్వాన్ని విద్యార్థుల్లో కల్పించాలని, అలాంటి సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు నేర్పించాలని చెప్పారు. ఢిల్లీలో పబ్లిక్ పాఠశాలల్లో సీట్లు దొరకటం లేదని, అన్ని ప్రాంతాలలో ఆ విధమైన పరిస్థితిని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని చెప్పారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను కార్పొరేట్ విద్యా వ్యవస్థకు దీటుగా తీర్చిదిద్దాలని, ఇందుకు సామాజిక బాధ్యతగా పనిచేసి ప్రైవేట్ మాదిరిగానే డిజిటల్ విద్య వ్యవస్థకు కృషి చేయాలని, విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యకు సాధికారత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు పనిచేయాలని, ప్రభుత్వ కృషికి ఉపాధ్యాయులు సైతం సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు తగ్గట్టుగా బోధనా పద్ధతులు మారాల్సిన అవసరం ఉందని, ఇందుకు ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు విద్య ఒక సాధనమని, విద్యావ్యవస్థలో కృత్యాధార పద్ధతికి ప్రాధాన్యత ఇవ్వాలని, చెడు మార్గం వైపు పయనిస్తున్న యువతను విద్య ద్వారా సన్మార్గం వైపు మళ్ళించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అయితే తొలుత జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం మంత్రి, పార్లమెంట్ సభ్యులు, ముఖ్య అతిథులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే కార్యక్రమ ప్రారంభంలో మంత్రి తో పాటు అతిథులు అందరూ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఆర్డిఓ రవి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్‌కు ప్రాణహాని నిజమే

హైదరాబాద్, సెప్టెంబర్ 6 : మాజీ సీఎం, ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాణహాని ఉందని స్టేట్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ అంగీకరించింది. అందుకే జెడ్ ప్లస్ భద్రతను కొనసాగించాలని సిఫారసు చేసినట్టు తెలిపింది. 2014 లో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎం పదవి నుంచి తప్పుకున్నాక ఆయనకు వై క్యాటగిరీ భద్రత ఉన్నదని హైకోర్టుకు వివరించింది. ఎమ్మెల్యేగా జగన్ 1+1 భద్రతకే అర్హులని ఎస్ఆర్సీ తేల్చింది. తన భద్రతను తగ్గించేశారని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందున్న తన భద్రతను కొనసాగించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి కౌంటర్ హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రాష్ట్రస్థాయి సెక్యూరిటీ రివ్యూ కమిటీని గతంలో ఆదేశించింది. ఈ మేరకు ఎస్ఆర్సీ తరపున ఐఎస్‌డబ్ల్యూ డీఐజీ, ఎస్పీఎస్ నచికేత్ విశ్వనాథ్ కౌంటర్ దాఖలు చేశారు.

## సెప్టెంబర్ టెన్షన్ ?

ఈసారి కూడా అదే భయం వెంటాడుతోంది. ఇప్పటివరకు కేవలం వరుణుడి భయమే ఉన్న నగరవాసులకు.. సెప్టెంబర్ సెంటిమెంట్ కూడా తోడవటంతో.. ఎప్పుడు ఏం జరుగుతుందోనని.. వణికిపోతున్నాయి. దానికి కారణం.. గతంలో వాళ్లు చూసిన భీకర పరిస్థితులే. హైదరాబాద్‌లో వచ్చిన ఉపద్రవాలు చాలా వరకు సెప్టెంబర్‌లోనే వస్తుండటం.. నగరవాసుల్లో భయానికి కారణవుతున్నాయి. 1908వ సంవత్సరంలో భాగ్యనగరంలో ఉన్న మూసీ నది మహోగ్రరూపం దాల్చడంతో.. నగరంలోని సగభాగం తుడిచిపెట్టుకుపోవటం ఇప్పటికీ నగరవాసులను భయపెడుతూనే ఉంటుంది. ఆ వరదలు కూడా సెప్టెంబర్ నెలలోనే రావటం గమనార్హం. ఈ క్రమంలోనే.. 2000, 2016 సంవత్సరాల్లోనూ సెంప్టెంబర్ నెలలో కుండపోత వర్షాలు హైదరాబాద్ నగరాన్ని అతలాకుతలం చేశాయి. కేవలం 1908, 2000, 2016 మాత్రమే కాదు.. హైదరాబాద్ చరిత్రలో సెప్టెంబర్ మిగిల్చిన చేదు అనుభవాలు ఇంకెన్నో ఉన్నాయంటున్నారు నగరవాసులు. 1591 నుంచి 1908 వరకు 14 సార్లు హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. 1631, 1831, 1903 సంవత్సరాల్లో భారీ వరదలతో భాగ్యనగరం అల్లాడిపోయింది. ఆ వరదలు.. పెద్ద ఎత్తున ధన నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా మిగిల్చాయి. 1908 సెప్టెంబరు వరదల్లో హైదరాబాద్ నగరంలోని ఏకంగా 2 వేల ఇళ్లు కొట్టుకుపోవటం.. 15 వేల మంది మృతి చెందటం.. 20 వేల మంది నిరాశ్రయులవటం.. ఇప్పటికీ నగర చరిత్రలో ఓ భీకర అనుభవమే. ఆ వరదల సమయంలో వారం రోజుల పాటు జనజీవనం స్తంభించిపోయింది. 1631లో కుతుబ్ షాహీ ఆరో పాలకుడు.. అబ్దుల్లా కుతుబ్ షా కాలంలో వచ్చిన వరదలకు భవనాలు ధ్వంసం అయ్యాయి. మూసీ నది చుట్టు ప్రక్కల ఉన్న ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. వేలాది మంది నిరాశ్రయులైనట్టు చరిత్ర చెప్తోంది. 1831లో అసఫ్ జాహీ నాలుగో మీర్ ఫరుకుందా అలీఖాన్ నాసరుదౌలా పాలనా సమయంలోనూ.. భాగ్యనగరంలో భారీ వరదలు వచ్చాయి. ఆ సమయంలో.. నిర్మాణంలో ఉన్న చాదర్‌ఘాట్ వంతెన కొట్టుకుపోయింది. ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ పాలనా కాలంలోనూ.. 1903లో సెప్టెంబర్ నెలలోనే భారీ వర్షాలకు హైదరాబాద్ నగరం అల్లాడిపోయింది. ఇలా... 1968, 1984, 2000, 2007, 2016, 2020 సంవత్సరాల్లోనూ భారీ వర్షాలు కురిసి మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. ఆయా సమయాల్లో జరిగిన బీభత్సానికి నగరమే సాక్షిగా నిలుచుంది. వేర్వేరు నెలల్లో వర్షాలు వచ్చినా.. సెప్టెంబర్‌లో వచ్చిన వర్షాలే బీభత్సం సృష్టిస్తుండటం గమనార్హం. అన్నింటా.. 1908వ ఏడాది మాత్రం హైదరాబాద్ చరిత్రలో ఎప్పటికీ మర్చిపోలేరు. సెప్టెంబరు 28వ తేదీ.. ఒక పీడ కలగా దాని ఆనవాళ్లు ఇప్పటికి భయపెడుతూనే ఉంటాయి. మూసీ నది ఏకంగా 60 అడుగుల ఎత్తున ప్రవహించి.. మహోగ్రరూపం దాల్చింది. 36 గంటల్లో 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవడంతో.. హైదరాబాద్ ఆగమైపోయింది. మూసీ ప్రవాహం.. చాదర్‌ఘాట్ దాటి అంబర్‌పేట బుర్జు వరకు.. అటు చార్మినార్ దాటి శాలిబండ వరకు వరద పోటెత్తింది. ప్రాణాలు కాపాడుకునేందుకు వందల సంఖ్యలో ప్రజలు పేట్ల బుర్జుపైకి ఎక్కారు. కానీ.. మూసీ ఉద్ధృతికి పేట్లబుర్జు కూడా కొట్టుకుపోయి.. వందలాది మంది కొట్టుకుపోయాయి. ఆనాటి బీభత్సంలో.. వేల సంఖ్యలో నగరవాసులు మృత్యువాత పడ్డారు.

## చందాదారులకు డిపాజిట్లు చెల్లించారా?

హైదరాబాద్, సెప్టెంబర్ 5 మార్గదర్శి ఫైనాన్షియర్స్ యాజమాన్యం తమ చందాదారులందరికీ డిపాజిట్ల తాలూకు నగదు తిరిగి చెల్లించిందో లేదో, ఎవరికైనా ఎగవేసిందో లేదో తెలుసుకునేందుకు వీలుగా తెలుగు, ఇంగ్లిష్, హిందీ పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. దీనిపై బాగా ప్రచారం జరిగేలా నోటీసులు జారీ చేయాలని తెలిపింది. ఇందుకు అయ్యే ఖర్చులను మార్గదర్శి వెచ్చించాలని స్పష్టం చేసింది.

ఈ మేరకు జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. పత్రికల్లో వచ్చిన నోటీసుల కాపీలను తదుపరి విచారణ రోజు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధంగా మార్గదర్శి డిపాజిట్ల సేకరణ చట్ట వ్యతిరేకమంటూ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను అక్టోబర్ ఒకటికి వాయిదా వేసింది

## ఏఐ అంతర్జాతీయ కేంద్రంగా హైదరాబాద్

హైదరాబాద్ సెప్టెంబర్ 5 : హైదరాబాద్ నగరాన్ని కృత్రిమ మేధస్సు(ఏఐ)కి అంతర్జాతీయ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అందులో భాగంగానే తమ ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న ఫోర్త్ సిటీలో ఏఐ కార్యకలాపాల కోసం 200 ఎకరాలను కేటాయించిందని చెప్పారు. హెచ్ఐసీసీలో గురువారం రాష్ట్ర ఐటీ శాఖ నిర్వహించిన ఏఐ గ్లోబల్ సమ్మిట్‌ను ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వస్తున్న కొత్త టెక్నాలజీలతో సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని అన్నారు. తాజాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సైతం కొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మారిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఏఐకి ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించిన తమ ప్రభుత్వం ఏఐ కార్యకలాపాల కోసం ఫోర్త్ సిటీలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. వ్యవసాయం, వైద్య, ఆరోగ్యం, విద్య, ప్రజా రవాణా వ్యవస్థల్లో ఏఐ వినియోగంపై ఇండస్ట్రీ నిపుణులతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. ఏఐ సిటీ నిర్మాణం పూర్తయ్యే వరకు శంషాబాద్‌లోని ప్రపంచ వాణిజ్య కేంద్రంలో రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అన్ని సౌకర్యాలతో కూడి కార్యాలయ స్థలాన్ని ఏఐ ఆధారిత కంపెనీల కోసం అందుబాటులో ఉంచుతామని చెప్పారు. వివిధ సంస్థలతో 26 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.

రెండ్రోజులు జరిగే సదస్సులో 50కి పైగా స్టార్టప్‌లతో ప్రదర్శన ఏర్పాటు చేశారు.

## నగరంలో దంచికొట్టిన వాన

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లడంతో పాటు, ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు తెలుగు రాష్ట్రాలకు వాయుగుండం ముప్పు తప్పిందని, అయినప్పటికీ పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం దంచికొట్టింది. భారీగా కురిసిన వానతో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్‌లో తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. కోఠి, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట ప్రాంతాల్లో ట్రాఫిక్? జాం అయింది. రోడ్లపై వాన నీరుతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడ్డారు. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలు బోయిన్?పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యారడైజ్, కుత్బుల్లాపూర్, గుండ్లపోచంపల్లి, జీడిమెట్ల, బాలానగర్, దుండిగల్, సూరారం, బహదూర్‌పల్లి, జగద్గిరిగుట్ట, మల్లంపేటలో వర్షం బేగంపేట్, చిలకలగూడ, మారేడుపల్లి ప్రాంతాలలోనూ భారీగా వర్షం పడింది. ఒక్కసారిగా వర్షం కురవడంతో రహదారుల అన్నీ జలమయం కాగా పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. వర్షంతో పాటు చల్లగాలులు వీస్తుండడంతో వాతావరణం ఒక్కసారి చల్లగా మారిపోయింది.

## భారీ ఎన్‌కౌంటర్.

మణుగూరు: గురువారం ఉదయం కరకగూడెం మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామ శివారులు మావోయిస్టులకు, పోలీసులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందిన వారిని లచ్చన్న దళ సభ్యులుగా పోలీసులు నిర్ధారించారు. గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా మణుగూరు ఏరియాలో నిషేధిత మావోయిస్టుకు చెందిన లచ్చన్న దళం సంచరిస్తుందన్న సమాచారంతో గురువారం ఉదయం కరకగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో మోతె అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిషేధిత సిపిఐ మావోయిస్టు ధళ సభ్యులు ఎదురుపడి పోలీసులపై కాల్పులు జరిపారని అన్నారు. ఆనంతరం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా ఎదురుకాల్పుల్లో భ ద్రాద్రి కొత్తగూడెం- అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటికి చెందిన ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. అదేవిధంగా ఇద్దరు పోలీసులకు స్వల్ప గాయాలు జరిగినట్లు తెలిపారు. గాయపడిన పోలీసులను భద్రాచలం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల్లో ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారని మృతుల్లో మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటి కార్యదర్శి లచ్చన్న దంపతులు ఉన్నారు. మృతి చెందిన వారి వివరాలు 1.లచ్చన్న అలియాస్, వీరయ్య, 2. శుక్రాం, 3.తులసీ, 4.దుర్గేష్, 5.రాము, 6.కోసి ఉన్నట్లు సమాచారం. సంఘటనా స్థలంలో ఏకే 47 ఆయుధాలు 02, ఎస్ఎల్ఆర్ 01, 303 రైఫిల్ 01, పిస్టల్ 01, మ్యా గ్జిన్‌లతో పాటు కిట్ బ్యాగులు ఇతర సామగ్రి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎదురు కాల్పుల్లో మరో మావోయిస్టు పారిపోయాడనే సమాచారంతో స్పెషల్ పార్టీ పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# భిన్నత్వంలో ఏకత్వంలో
# అందరూ కలసి పండుగలు నిర్వహించుకోవాలి



**అక్షర విజేత, కొమురవెల్లి:** వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా ముస్లిం పెద్దలతో దూల్మిట్ట గ్రామ పంచాయతీ ఆవరణలో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించిన చేర్యాల సిఐ ఎల్ శ్రీను, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ లు, ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను, మాట్లాడుతూ జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. హైదరాబాదులో మిలాద్ ఉన్ నబీ ఏరోజు జరుపుకుంటున్నారో ఆరోజు జరుపుకోవాలని తెలిపారు. మతసామరస్యం కాపాడుకుంటూ పండగలు జరుపుకోవడం ఆచారంగా పెట్టుకోవాలని తెలిపారు.ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. యువత ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో దూల్మిట్ట తహసీల్దార్ మధుసూదన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లైన్మెన్ సత్తయ్య, మాజీ జెడ్పిటిసి వెంకట్ గౌడ్, గ్రామ పెద్ద చందు,ముస్లిం పెద్దలు రషీద్, కరీం, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# అసోసియేషన్ ఆధ్వర్యంలో
# బీద కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకుల పంపిణీ....



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ లో ఉంటున్న గుండోజు కోటయ్య కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అధ్యక్షుడు ఎన్విటి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, సభ్యులతో కలిసి పంపిణీ చేయడం జరిగినది. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ ఇలాంటి బీద కుటుంబాలను ఆదుకోవాలని స్వచ్ఛంద సంస్థలు వారికి చేతనైనంతవరకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కోటయ్యకు ఉన్న ఇల్లు కూడా కూలిపోవడం జరిగిందని ఇలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఎవరికి తోచిన సహాయం వారు చేయవలసిందిగా కోరినారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని, సమాజసేవ కార్యక్రమాలలో ఎప్పుడు ముందుంటుందని, దేవరకొండ నియోజకవర్గ ప్రజల అండ దండలు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, వైయస్ కరుణాకర్, సత్యం టీచర్, గడ్డం వెంకటయ్య, %బా×జ% యాదగిరి, చంద్రశేఖర్, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, గణపతి, నెల్వాలపల్లి శేఖర్, రాము, శోభన్, గణేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు
# ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలి

### ప్రజా సమస్యలపై పార్టీ కార్యకర్తలు కదలాలి
### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి రమేష్




**అక్షర విజేత చెన్నారావుపేట**అధిక వర్షాలతో వరంగల్ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు కనీసం 30 వేల రూపాయల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని ఎం సిపిఐ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ అలాగే ప్రభుత్వ హామీ ప్రకారం భేషరతుగా రైతుల రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని కుంటి సాకులతో అర్హులైన రైతుల రుణాలను మాఫీ చేయకపోవడం సరైనది కాదని
అన్నారు.చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ జన్ను రమేష్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్ని ఆశలతో గత ప్రభుత్వాన్ని ఓడించి కొత్తగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఆశలను అడియాశలు చేసే విధంగా పాలన కొనసాగించడం సరైంది కాదని ఈ క్రమంలో రుణమాఫీ పై ఆశతో రైతన్నలు ఓట్లేసారని కానీ కుంటి సాకులతో రైతుల అందరి రుణాలు మాఫీ చేయకపోవడం అన్యాయమని ఇప్పటికైనా బేషరతుగా కుంటి సాగుల్ని చూపకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సొసైటీలలో జరుగుతున్న అవినీతి అవకతవకలను అరికట్టి సంబంధిత బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. అధిక వర్షాలతో వివిధ వర్గాల ప్రజానీకం అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలను వేస్తే చేతికందే దశలో అధిక వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని అందుకని నష్టపోయిన రైతులకు ఎకరానికి కనీసం 30 వేల రూపాయల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని నిరాశ్రయులైన ప్రజలకు తగిన సహాయం అందించాలని కోరారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వర్షాలతో నష్టపోయిన వారిని, పంటలను సందర్శించి ప్రభుత్వం తీసుకువచ్చేలా కార్యచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు కన్నం వెంకన్న మండల నాయకులు హత్యా నాయక్ జన్ను సాంబయ్య శీను గోర్మియా కళావతి పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంర్ఫ్ చెక్కులను పంపిణీ

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గము పరిధిలోని సరూర్నగర్ మరియు ఆర్కేపురం డివిజన్ లో మంజూరైన 19 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు 28 సీఎంర్ఫ్ చెక్కులను లబ్ధిదారులకు సరూర్నగర్ తాసిల్దార్ కార్యాలయం లో అందజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, సబితా ఇంద్రా రెడ్డి, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను మరియు సీఎంర్ఫ్ చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు సబితా ఇంద్రా రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సరూర్నగర్ ఆర్కే పురం డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**అక్షర విజేత ఇబ్రహీంపట్నం** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామంలో బకున రాచకొండల్ గారికి 41000/-,ఆకుల పెంటప్ప గారికి 13000/-, లింగంపల్లి యాదమ్మ,కి 30000/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో మంచాల మండల మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోప్పరి దశరథ ముదిరాజ్,మంచాల మండల ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఓరుగంటి లింగమయ్య గౌడ్, జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహేష్ గౌడ్,ప్రచార కార్యదర్శి మంతని పరమేష్ యాదవ్,యువజన కాంగ్రెస్ నాయ కులు ఓరుగంటి సురేష్ గౌడ్, గ్రామస్తులు మంథని ఐలయ్య యాదవ్,లింగంపల్లి శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

# వెంకటేష్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళ్లులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత నర్సంపేట**నర్సంపేట పట్టణానికి చెందిన మేడిశెట్టి వెంకటేష్ అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయం తెలిసి వెంకటేష్ పార్థివ దేహాన్ని సందర్శించి,పూల మాల వేసి, నివాళులు అర్పించి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనత పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు , పట్టణ కౌన్సిలర్స్ జుర్రు రాజు , బోడా గొల్య , వరంగల్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ , రాజు , పొదిల్ల రాంచందర్ అచ్చ దయాకర్ , శ్రీను , బానోత్ రాజేందర్. కేశాపాక బాబు , కందికొండ శ్రీను , అన్వేష్, కుసుమ భవాని శంకర్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు,



అక్షర విజేత

## జీవితములోంచి జారిపోయినప్పుడు తెలుస్తుంది...

ఇప్పుడే గుమ్మము తలుపులుతీశాను
ఎక్కడో మనిషి చనిపోయిన వాసన
గాలి మోసుకచ్చింది.....
నిన్నటి అడుగులన్నీ వాకిట్లోనేఉన్నాయి
అలజడిలేని నడిరాత్రిలా కళ్ళునిద్రిస్తున్నాయి
నిన్న హంసతూలికపై పవలించిన దేహము
ఇప్పుడుమట్టిపై మరణాన్ని తనే ధ్రువీకరించుకుంది....
పక్షుల్ల గుంపులు గుంపులుగా జనము
ఎక్కడెక్కడినుంచో ఎగిరస్తున్నారు.....
రాలిపోయే దేహాలు దేహాన్ని ఎంత ప్రేమించుకుంటారో
కన్నీళ్లు మాత్రము రాల్చుకుంటున్నారు.....
ఒక్క కన్నీటిచుక్కయినా కంట్లోదూరి
అతనిరెప్పలు తెరిపించలేక పోతుంది.....
అతడిప్పుడు చలనములేని శవము.....
శబ్దలు వినిపించని నిర్జీవమైన మౌనకణము
దశబ్దాలపాటు జీవించి ప్రాణలు విసర్జించిన
గాలిపటము....
నిన్నటిదాక అతడు మట్టిలో సలసలమరిగిన అహము
ఇప్పుడు రెక్కలుముడుచుకొని మన్నులోకి జారిపోయే
శవము.....
గతించినవారు నిద్రలేవరని గతములోని పీనుగులా
కుప్పలు... కాలిబూడిదై సందేశము ఇచ్చేవెళ్లాయి
సందర్భమంటు లేకున్నా స్మశానము పీడకలై మనిషిని
పీడీస్తూనే ఉంది
మరణము మనిషికి చివరి
చరణము
అది అనుభవించితేనే
అందులోని ఆనందము
జీవికి అవగతమౌతుంది.....
అనంత ప్రపంచములోంచి
శూన్యములోకి వెళు
తున్నప్పుడే....మనిషిని విడిచిన
బ్రతుకులోని రంగులు...
ఎంత అందంగా చిత్రికరించ
పడుతాయో
జీవితములోంచి జారిపోయినప్పుడు తెలుస్తుంది.....



మారుపాక కృష్ణ(త్రిపుర సుందరి)
90594 74032..

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి




**అక్షరవిజేత,జహీరాబాద్/ ఝరాసంగం** :ఝరాసంగం గ్రామం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విజ్ఞాన జ్యోతి మోడల్ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకున్న విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ బి నాగన్న గారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరికీ పూలమాల శాలువాల తో సన్మాన సత్కారం నిర్వహించడం జరిగింది. పాఠశాల హెడ్మాస్టర్ శ్వేతా మేడం ఉపాధ్యాయులు జి మల్లయ్య బి సాయికుమార్ బి శ్రావణి బి ఈశ్వరమ్మ స్రవంతి నాగజ్యోతి రోజా జి లక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు

## కలెక్టర్ ను కలిసిన బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి :** బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లుగా నియామకమైన ఐఏఎస్ అధికారులు వికాస్ మహతో, కిరణ్మయి కొప్పిశెట్టి గురువారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ వారికి అభినందనలు తెలియజేశారు.

## శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ అంతర్జాతీయ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి:** చివ్వెంలా మండలం ఉంద్రుగొండ సమీపంలోని స్వామినారాయణ్ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యపాద్ మంత్ర స్వరూప్ దాస్ జి స్వామీజీ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ ఆనంద్ డైరెక్టర్ హార్దిక్ పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ ఆనంద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో ఉన్నటువంటి అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులను వెలిగించేవాడని విద్యార్థులను క్రమశిక్షణతో నడిపిస్తూ మాతృభాష మాధుర్యాన్ని చవిచూపిస్తూ తెలుగులోని వెలుగును అందిస్తూ పిల్లల సేవలో నా జీవితం ధన్యమని భావిస్తూ




తల్లిలా లాలిస్తూ తండ్రిలా రక్షిస్తూ మిత్రుల చేరదీసి ఆప్తునిలా ఆదరించే వారే ఉపాధ్యాయులని తెలియజేశారు అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువా బహుమతులతో సత్కరించడం జరిగింది.

## రుణమాఫీ ఆన్ లైన్ ప్రక్రియ గడువు పెంచాలి

**బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రైతు రుణమాఫీ కానీ రైతుల పేర్లు నమోదు ప్రక్రియ సజావుగా జరగకపోవడంతో చాలామంది రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి రైతు రుణమాఫీ గడువును పెంచాలని హుజూర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు అన్నారు. రుణమాఫీ నమోదు ప్రక్రియ నత్త నడకన సాగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈరోజు చివరి రోజు కావడంతో ఇంతవరకు చాలామంది రైతుల నమోదు ప్రక్రియ పూర్తి కాలేదు కాబట్టి దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఆందోళన చెందుతున్నారు.రైతు రుణమాఫీ కానీ వారు చాలామంది ఉండటంతో బ్యాంకుల చుట్టూ వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ, రైతులు తిరుగుతున్నారు టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల, సర్వర్ బిజీ వల్ల రుణమాఫీ కానీ రైతుల పేర్లు నమోదు ప్రక్రియ చాలా లేటుగా జరుగుతుంది. కాబట్టి రుణమాఫీ కానీ రైతుల నమోదు ప్రక్రియ గడువు పెంచాలని చాలామంది రైతులు కోరుతున్నారు. రైతు రుణమాఫీ 40% ఫార్టీ పర్సెంట్ మాత్రమే చేశారు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదు.



ఋణమాఫీ కానీ రైతుల నమోదు ప్రక్రియ చాలా లేటుగా జరుగుతుంది. కావున మరో పది రోజులు పెంచాలి.మరియు గడువును పెంచడమే కాకుండా, రుణమాఫీ కానీ రైతులందరికీ 100% రుణమాఫీ జరిగేలా చూడాలి. ఇది చాలామంది రైతుల యొక్క అభిప్రాయం టెక్నికల్ ప్రాబ్లం వలన కొంతమంది రైతులు రుణమాఫీ కాలేదు ఫ్యామిలీ ఆధార్ కార్డు లింక్ తో మరి కొంతమంది కి కాలేదు, రేషన్ కార్డు లేదని చెప్పి మరి కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదు ఇలా చాలా కారణాలతో రుణమాఫీ కాక రైతులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి రైతు రుణమాఫీ నమోదు ప్రక్రియను పొడిగించి అందరికి రుణమాఫీ జరిగేలా చూడాలి. ఋణమాఫీ కానీ రైతుల పేర్ల నమోదు ప్రక్రియ గడువును మరో పది రోజులు పెంచాలనిఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజించాలి.

**జింకల భాస్కర్.**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో మరియు పట్టణాల్లో పెద్ద ఎత్తున యువత వినాయక చవితి వేడుకలను జరుపుకుంటారు.కానీ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులనే ప్రతిష్టించుకొని, నిమజ్జనం జరుపుకోవాలని సామాజిక కార్యకర్త జింకల భాస్కర్ కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలు నిమజ్జనం చేసిన తర్వాత నీరు కలుషితమై కలరా,టైఫాయిడ్ సీజనల్ వ్యాధులు మరియు రైతులకు పంట పొలాల్లో దిగుబడి కూడా తగ్గిపోతుందని,ఈ సారి వర్షాలు ఎక్కువ గా వస్తుండడంతో వరదలు వస్తున్న కారణం గా ప్రజలు అనారోగ్య బారిన పడకుండా మట్టి వినాయకులకే ఎక్కువ



ఆసక్తి చూపాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం నడుం బిగించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్ర వినాయక విగ్రహాలకు ఎటువంటి పర్మిషన్ కూడా ఇవ్వకుండా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఈ సందర్భంగా కోరారుమట్టి వినాయక విగ్రహాలను తయారు చేసే వారిని ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని కోరారు.

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా .ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం.

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల, 1987–88 విద్యా సం. నందు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు జాతీయఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా గురు ప్రదక్షిణ పేరుతో నాడు పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి సత్కరించే కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా నాటి హిందీ భాషోపాధ్యాయులుగా పాఠశాల యందు 23 సంవత్సరాలు సేవలందించిన ఎం వై నరసింహాచారి,వృత్తి విద్యా శిక్షకులుగా పాఠశాలలో 38 సం. పైబడి సేవలందిస్తున్న కురివెళ్ల శ్రీనివాసరావు లను వారివారి ఇళ్ల వద్ద ఘనంగా సత్కరించారు నేరేడుచర్ల పట్టణంలో ఉంటున్న గురువులనే కాక వేరు వేరు ప్రాంతాల్లో ఉన్న తమ గురువులను సైతం "గురు ప్రదక్షిణ" కార్యక్రమం ద్వారా వారి ఇళ్ల వద్దకె వెళ్లి



సత్కరించదల్చామని పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు ఇటువంటి కార్యక్రమం ద్వారా తమ చిన్ననాటి గురువులతో ఆత్మీయ అనుబంధాలను పంచుకుంటున్నట్లు పూర్వ విద్యార్థి అంజలి స్కూల్ కరస్పాండెంట్ అలక సైదిరెడ్డి అన్నారు తమ గురువులందరినీ ఈ కార్యక్రమం ద్వారా వారి ఇళ్ల వద్దకు వెళ్లి కలవడం బాగోగులు తెలుసుకోవడం సత్కరించడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థి మరియానంద స్కూల్ ప్రిన్సిపాల్ పి లూకాస్ అన్నారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కురువెళ్ల సత్యం గూడూరు చంద్రయ్య కందిబండ సైదయ్య సురేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఉపాధ్యాయులను సన్మానించిన వేముల భారతీ ప్రతాప్

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు పట్టణ మాజీ ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్ లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేముల ప్రతాప్ మాట్లాడుతూ, ఈ పాఠశాలలో లెక్కల మాస్టారుగా పనిచేస్తున్న ఊట్లపల్లి గ్రామానికి చెందిన బండారు మణికంఠ తన చిన్ననాటి స్నేహితుడని తనతో పాటు కలిసి చదువుకున్న మిత్రుడు ఇటీవల కాలంలో నూతనముగా ప్రభుత్వ టీచర్ ఉద్యోగాన్ని సంపాదించి ఇదే ఊరికి ఉపాధ్యాయుడిగా రావడం చాలా సంతోషకరమని. తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన మిత్రుడు మణికంఠ ఒకపక్క కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ ఒక ప్రైవేటు లెక్చరర్ గా కూడా పనిచేస్తూ మరోపక్క కుటుంబ పోషణ కోసం చిన్న దుకాణాన్ని సైతం నడిపిస్తూ కష్టపడి చదివి తన ఎంచుకున్న



లక్ష్యాన్ని చేదించడం ఆశ్చర్యం కలిగించిందని వారు అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మన పిల్లల భవిష్యత్తును వారి భుజస్కంధాలపై వేసుకుని తీర్చిదిద్దే దిశగా ఉపాధ్యాయ వృత్తి సహకరిస్తుందని వారు అన్నారు అనంతరం ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు,

## గాగిరెడ్డిపల్లిలో కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అక్షర విజేత: చిగురుమామిడి ప్రతినిధి:**చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లే గ్రామంలో తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ మండల అధ్యక్షుడడు శ్రీరామోజు రాజ్ కుమార్ అధ్యక్షతన కళాకారుల గ్రామ నూతన కమిటీ ఎన్నికకు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అధ్యక్షుడిగా మొలుగూరి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా దేవునురి చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా దరావేణి సమ్మయ్య, శ్రీరాముల రాజా చారి, కోశాధికారిగా సుధగోని మధుసూదన్, సంయుక్త కార్యదర్శిగా బుర్ర పరశురాం, సహాయ కార్యదర్శిలుగా బొమ్మగాని రాజ బహుదూర్, మొలుగూరి లింగయ్య, ప్రచార కార్యదర్శిగా కూన రవీందర్, మండల కార్యవర్గ సభ్యులుగా బొమ్మగాని మధుసూదన్, బుర్ర కుమార్ స్వామి, బొమ్మగాని రాజశేఖర్,గౌరవ సలహాదారుగా కూన వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా మోలుగురి రవీందర్, మెరుగు చంద్రం, ధారవేణి సదానందం,మెరుగు రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నూతన కమిటీ తమపై నమ్మకంతో



ఎన్నికలు నిర్వహించి తమను ఎన్నుకున్న మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా మదర్ థెరిస్సా 27వ వర్ధంతి వేడుకలు

**అక్షర విజేత పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లో కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచ బస్ స్టాండ్ దగ్గర గల ప్రాజెక్టు హాస్టల్ నందు గల విశ్వమాత మధర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి 27వ వర్ధంతి ఘన నివాళులు అర్పించి మధర్ థెరిస్సా గురించి కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ, మధర్ థెరిస్సా సేవాలు చిరస్మరణీయం అని ఆమె చేసిన సేవాలు వెల కట్టలేనివాని నిరాశ్రయులు అభాగ్యులు కాడు పెదలు కుష్టు రోగులు క్షతగ్రాస్తులు క్షయ వ్యాధి వారు అనాథ పిల్లపై ఆమె చూపించిన ప్రేమ మరువ లేనివని.మధర్ థెరిస్సా తన యవజ్జీవితన్నీ పెద ప్రజల శ్రేయస్సు కోసం పెద ప్రజల కోసం కృషి చేసిన మహనీయురాలు మధర్ థెరిస్సా అని విశ్వమాత గా పేరు తెచ్చుకున్న ఏకైక మహిళా మధర్ థెరిస్సా కే సొంతం అని.మధర్ థెరిస్సా భారతరత్న అవార్డు



గ్రహీత నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో కటుకూరి వేంకటేశ్వర్లు.కిన్నెర శిరోమణి. విజయబానోతు లీల. అలివేలు. కాకటి రాములు. జర్పాల మాంగ్య వేల్పుల నవీన్ కుమార్.గట్టిగుండే అజయ్ కుమార్ నెలమర్రి సురేష్.సగుర్తి కోటేశ్వర రావు. కనకం ప్రసాదు మేషపోగు జీవన్ కుమార్.ఇసనపల్లి వంశీ.తెల్లూరి వెంకన్న. పాల్గొన్నారు,

## మట్టి విగ్రహాలు శ్రేయస్కరం - మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

### మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ ఎన్ సి .రాజమౌళికి గజ్వెల్ మండల కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు అందజేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని మట్టి గణపతి విగ్రహాలు పూజించడం ద్వారా పర్యావరణం కు మేలు కలుగుతుందని అన్నారు.అలాగే వినాయక మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎక్కడ కూడా ఎలాంటి ఆటంకం కలగాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి




నాగపురి రమేష్, గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొలిచెలిమె స్వామి, గజ్వేల్ మండల అధ్యక్షులు నాగపురి బాబు, మండల ప్రధాన కార్యదర్శి తోవ్వల యాదగిరి, మండల ఉపాధ్యక్షులు కొలిచెలిమె మల్లేశం, కొలిచెలిమె పోచయ్య, సేగ్గారి కొండల్, కానుగుల రమణాకర్, కుమ్మరి కిషోర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాం తనిఖీ

**అక్షర విజేత నర్సంపేట/** బానోజి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజీపేట వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేసి నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ మీద విచారించినారు. అదేవిధంగా జ్వర పీడితుల గూర్చి ఆరా తీసి డెంగ్యూ జ్వరాల నియంత్రణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి ప్రతి శుక్రవారం డ్రైడేను విధిగా పాటించి ప్రతి గ్రామాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధుల నియంత్రణ చేసి తగిన చికిత్సను అందించి పారిశుద్ధ పనులను సక్రమంగా గ్రామ పంచాయితీ సిబ్బంది చేసేలా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ అరుణ్ చంద్ర డిప్యూటీ డెమో అనిల్ కుమార్ హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## శివ రుద్రప్ప బిల్వాల నిమజ్జనం

**అక్షరవిజేత,జహీరాబాద్/ కోహిర్ :**కోహిర్ మండల బేడంపేట్ గ్రామంలోని శ్రీ రాజయ్య స్వామి దేవస్థానంలో





శ్రావణమాసం ఉత్సవాల్లో నెలరోజుల పాటు నిర్వహించిన లక్ష బిల్వర్చన త్రిదాళం బిల్వ పత్రాలతో పూజ నిర్వహించిన బిల్వాలను బుధవారం శ్రీశైలంలోని పరమ పవిత్రమైన పాతాళ గంగ లో ఆలయ ఈవో విభూతి వీర రుద్రప్ప బిల్వాలను నిమజ్జం చేశారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది బసవరాజ్ స్వామి శివానంద్ సామి పాల్గొన్నారు

## ఘనంగా గురుపూజ దినోత్సవం.



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :**భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు మరియు గురుపూజ దినోత్సవం పట్టణంలోని న్యూ అరబిందో డిగ్రీ కళాశాల, స్పందన జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి ,ప్రిన్సిపాల్ ఎడవెల్లి వెంకట్ రెడ్డి పూలమాల లేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అధికారులు శ్రీధర్, కొప్పుల లింగారెడ్డి అధ్యాపకులు వెంకటేశ్వర్లు ఆంజనేయులు శ్రీనివాస్ చారి సతీష్ ప్రభాకర్, నాగప్రసాద్ బాలకృష్ణ, నగేష్ కావ్య ,సైదిరెడ్డి పాల్గొన్నారు.

## కేశవపురంలో ఆరోగ్య సిబ్బంది సేవల పట్ల గ్రామస్తుల హర్షం

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**జిల్లా ఆరోగ్య సిబ్బంది అధికారుల ఆదేశానుసారం వర్షాల కారణంగా రవాణా సౌకర్యం లేని కేశపురం గ్రామంలో వైద్య సౌకర్యాలకు ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు కు రావులపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యం లో కేశపురం గ్రామంలో బంధం నుంచి ట్రాక్టర్ పై ఎక్కి వారి ప్రాణాలను కూడా లెక్కచేయకుండా, వర్షాల కారణంగా నిల్వనీరు వల్ల, కలుషిత నీరు వలన, ఇంటింటి ఫీవర్ సర్వే చేసి, జ్వరంతో బాధపడుతున్న వారికి, చిరు వ్యాధులకు మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ ప్రజలకు మందుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న , ఏఎన్ఎంలు లు రజిత, నాగలక్ష్మి, ఆషా కార్యకర్తలు, మెరమ్మ, అంగన్వాడి టీచర్ అల్వాల సంగీత, గ్రమ సిబ్బంది చాగంటి అవిలయ్య , మిర్యాల ఓం ప్రకాష్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



అక్షర విజేత

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### చొప్పదండి తాసిల్దార్ పి నవీన్ కుమార్

**అక్షర విజేత,చొప్పదండి:** అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ, వృత్తి ఎంతో పవిత్రమైనదని చొప్పదండి తాసిల్దార్ పి నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని ఆర్నకొండ గ్రామంలోని, అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు , ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చొప్పదండి తాసిల్దార్ పి నవీన్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న, పాఠశాల కరస్పాండెంట్ కనక రాజు ను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని విధిగా నిర్వర్తిస్తారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్



తమ్మడి కనుక రాజు తో పాటు, ప్రిన్సిపాల్ తమ్మడిశ్రీమతి, ఉపాధ్యాయులను తాసిల్దార్ పి నవీన్ కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ ఐ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 27,705 ఎకరాల్లో పంట నష్టం

### వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి:** జిల్లాలో ఐదు రోజులుగా కురిసిన వర్షం అన్నదాతలకు నష్టాన్ని మిగిల్చిందని వేల ఎకరాల్లో పంట నీట మునిగిందని జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలన నిమిత్తం తుంగతుర్తి కి విచ్చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ వేల ఏక్రాల్లో పంట నీట మునిగిందని జిల్లావ్యాప్తంగా 10,806 మంది రైతులకు గాను 27,705 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా నిర్ధారించామన్నారు. మెట్ట ప్రాంతాలైన సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో పత్తికి వరికి మేలు చేకూర్చగా పెసర పూర్తిగా దెబ్బతిన్నదని హుజూర్ నగర్ , కోదాడ నియోజకవర్గాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని పూత దశలో ఉన్న పత్తికి, పిలక దశలో ఉన్న వరికి నష్టం పొంచి ఉందని ఈసారి మంచి ఫలితాలు ఇస్తుందనుకున్నటువంటి పెసర చేతికందే దశలో వర్షం వల్ల మొలకలు వచ్చి నష్టాన్ని మిగిల్చిందని పూర్తిగా పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించేందుకు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటున్నామన్నారు వరి 18,217 ఎకరాల్లో పత్తి 3015 ఎకరాల్లో మిర్చి 460 ఎకరాల్లో పెసర 1024 ఎకరాల్లో మిర్చి



460 ఎకరాల్లో కంది 38 ఎకరాల్లో మిగతావి 4809 ఎకరాల్లో నష్టం జరిగిందని ఇసుక మేట వేసిన

11,450 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. జరిగే నష్టాన్ని వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి నాలుగైదు రోజుల్లో పంట నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం పంట పూర్తిగా నష్టపోయిన వారికి ఎకరాకు పదివేల చొప్పున ఇసుక మేట వేయబడిన పొలానికి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ బాలకృష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీణాదరి ఉన్నత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**అక్షర విజేత,చొప్పదండి:** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని వీణాధారి ఉన్నత పాఠశాలలో ప్రముఖ దార్శనికుడు, విద్యావేత్త, భారత ద్వితీయ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ తన ప్రసంగంలో ఉపాధ్యాయుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు, వారి విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో మరియు సమాజ పురోగతికి తోడ్పడటంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తించి అభినందించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు



ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణరెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితి, అనూష, తేజ, సువర్ణ, సౌమ్య, లక్ష్మి మాల, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల.

# హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయల అభివృద్దే తన లక్ష్యం

### -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయల అభివృద్దే తన లక్ష్యం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ధన్ పాల్ లక్ష్మీబాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగర గణేష్ మండపాలకు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మండపం కమిటీ సభ్యులకు వచ్చే వారికీ ఇబ్బంది కలుగకుండా పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం దాదాపు ఏడు వందల మండపాలకు సహకారం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు హిందువులలో ఐక్యమత్యం పెంపొందించేదుకు ఆంగ్లేయుల కాలంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ ప్రారంభించిన గణపతి నవరాత్రులు నేడు భారతదేశం నలు మూలలు వ్యాపించాయని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చిన్న, పెద్ద అందరు కలిసికట్టుగా భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులు జరుపుకుంటారని అన్నారు. బలగంగాధర్ ను ఆదర్శంగా తీసుకొని నగరంలో గత పదేళ్ల నుండి ఈ కార్యక్రమాన్ని తన ట్రస్ట్ ధ్వరా



నిర్వహించడం జరుగుతుందన్నారు. గణేష్ మండపాలకు సహకారం అందించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు సాధ్యమైనంత వరకు మండపం నిర్వాహకులు మట్టి గణపతులు నెలబెట్టాలని సూచించారు. నవరాత్రులు ముగిసే వరకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విగ్నేశ్వరుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ధన్ పాల్ లక్ష్మీ బాయ్ అండ్ విఠల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదర్పల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల ను



ఘనంగా నిర్వహించారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదర్పల్లి లో విద్యార్థులు శ్రీమన్నారాయణ ఫౌండేషన్ అధ్యక్షులు సర్వే సత్యనారాయణ మొదలగువారు ఉన్నత పాఠశాలఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు జీ శ్రీనివాస్, ఎల్ బుచ్చి రాములు, పి కృష్ణారెడ్డి, ఏ శశిధర్ శర్మ, పన్నీర్ వెంకటమ్మ, బాల్రెడ్డి మొదలగు ఉపాధ్యాయులను పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు శ్రీమన్నారాయణ ట్రస్ట్ తరపున సర్వే సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు విద్యార్థికి దిక్సూచి అని సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి గొప్పనైనదని సమాజానికి డాక్టర్లు ఇంజనీర్లు లాయర్లు ప్రజా ప్రతినిధులను భావి భారత పౌరులను తయారుచేసే కార్మికులు ఉపాధ్యాయులని ఐ వెంకటరెడ్డి అన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ లో ఘనంగా గురుపూజోత్సవం



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మండలం జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా ఆచార్యుడిగా మరియు మొదటి ఉపరాష్ట్రపతిగా తరువాత రాష్ట్రపతిగా అనేక పదవీ బాధ్యతలు నిర్వహించి భారతదేశానికి వినలేని సేవ చేశారని ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ తెలియజేశారు అనంతరం ఉపాధ్యాయుల గొప్పతనం గురించి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి విద్యార్థులకు తెలియజేశారు తదుపరి విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో అలంకరించి శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో గట్టు శ్రీవాణి సముద్రాల అంజయ్య ఎస్ సురేందర్ మాధవరపు శారద బండపల్లి మల్లికార్జున్ సుంకే ఉమాదేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కలెక్టర్ ను కలిసిన బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి :** బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లుగా నియామకమైన ఐఏఎస్ అధికారులు వికాస్ మహతో, కిరణ్మయి కొప్పిశెట్టి గురువారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ వారికి అభినందనలు తెలియజేశారు.




అక్షర విజేత

# విద్య బోధనతో తలరాత మారుతుంది

-జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విద్య బోధనతో విద్యార్థిని, విద్యార్థుల తమ తలరాతను మార్చుకోవచ్చని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతారని, ప్రతి విద్యార్థి ఉపాధ్యాయ, అధ్యాపకుని గౌరవించాలని అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అధ్యక్షత వహించగా, జిల్లా ఇంటర్ విద్య అధికారి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకుల బోధనను శ్రద్ధతో విని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. దేశంలోనే అత్యున్నత పదవిని అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడా ఉపాధ్యాయ వృత్తి ద్వారా రాష్ట్రపతి పదవికి పైకి ఎదిగారని అన్నారు. అందుకని ప్రస్తుత తరుణంలో అధ్యాపకులు భావిభారత పౌరులైన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును చూపించాలని అధ్యాపకులను ఉద్దేశించి అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో ప్రతిరోజు కళాశాలకు హాజరై తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్య నేర్చుకోవడానికి కులము, మతము, పేద, ఐశ్వర్యవంతులుగా ఉండవలసిన అవసరం లేదని అన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధతో ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్యసాధన దిశగా విద్యను అభ్యసించాలని అన్నారు. బాలికల కళాశాలలో ప్రతి అధ్యాపకుడు శక్తి వంచన లేకుండా తమ విధులు నిర్వర్తిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధ వహించి పనిచేస్తూ భావిభారత పౌరులను తీర్చిదిద్దడానికి కృషి చేయాలని అన్నారు. అధ్యాపక వృత్తి మహోత్కృష్టమైనదని, రేపటి పౌరులైన విద్యార్థినులు ద్వారా దేశ భవిష్యత్ కు దోహదపడుతుందన్నారు. వైశ్యుడు, ఇంజనీర్, న్యాయవాది, ఇతర ఏ వృత్తి అయిన ఒక గురువు వద్దనే విద్యను అభ్యసించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని ప్రతి ఒక్కరు గౌరవిస్తారని అన్నారు. అధ్యాపకులు విద్యార్థులలో నిబిడీకృతమైన జ్ఞానాన్ని వెలికి తీసి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతారన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తాము అభ్యసిస్తున్న విద్యను భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండేందుకు వినియోగించుకోవాలని అన్నారు. స్వయం పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థినులు అధ్యాపకులుగా అవతారమెత్తి విద్యను బోధించారు. ఒకరోజు అధ్యాపకులుగా పనిచేసిన విద్యార్థులకు వారు సర్టిఫికెట్లను అందజేశారు.

## చారకొండ విశ్వశాంతి హై స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం

ఉపాధ్యాయులు,విద్యార్థులను సన్మానించిన-తాసిల్దార్






**అక్షరవిజేత,చారకొండ:** చారకొండ మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని విశ్వశాంతి హైస్కూల్లో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి,ఉపాధ్యాయ దినోత్సవానికి చారకొండ తాసిల్దార్ కెసి ప్రమీల ముఖ్య అతిథులుగా పాల్గొని ఉపాధ్యాయులను,విద్యార్థులను సన్మానించి వారికి,షీల్డ్ బహుకరించారు.సందర్భంగా తాసిల్దార్ ఉపాధ్యాయులు,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారతదేశానికి రెండో ప్రధానిగా,దేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశారు.రాధాకృష్ణకు భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నఅవార్డునుదక్కించుకున్నారు,అదేవిధంగా భారతదేశంలో వెనుకబడిన వృద్ధులకు ఎన్నో సేవలందించారు,భారతదేశంలో అత్యుత్తమ ఆలోచనగలవారుఉపాధ్యాయులని ప్రతి ఒక్క వేదికలో,ప్రతి సభలో అనేవారని ఆమె అన్నారు.అందుకు దేశంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని,గురువు లేని విద్య గుడ్డి విద్య ఉన్నట్లు,ప్రపంచంలోనే గౌరవపదమైన పదం ఉపాధ్యాయుడని,విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థాయికి పంపించే గురువు ఉపాధ్యాయుడు అని సందర్భంగా ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కారస్పెండెంట్ శ్రీనివాసులు గౌడ్, ప్రిన్సిపాల్ కవిత,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి ఎమ్మెల్యే జారే

నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్డ్ మోడల్ గా మారుస్తానన్నా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజవర్గంలో మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్.సిఎంఆర్ఎఫ్ రెండవ విడత చెక్కులు పంపిణీలో భాగంగా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట పెరాయిగూడెం అల్లిగూడెం నారంవారిగూడెం భీముడుగూడెం అచ్యుతాపురం గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు.అదే గ్రామపంచాయతీలో పర్యటించి గ్రామస్తుల ద్వారా పలు సమస్యలు తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా పక్కా ఇళ్ల సమస్యను గమనించి త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ.ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు విపిస్తానని అన్నారు, ప్రభుత్వ రేషన్ దుకాణాన్ని సందర్శించి నిల్వలను పరిశీలించారు. ఇటీవల వర్షాలకు కోతకు గురైన రోడ్లను పరిశీలించి మండలంలో కోతకు గురైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ప్రతి పంచాయతీలలో వార్డుల్లో తిరుగుతారని చెత్తాచెదారం లేకుండా అధికారులు చూడాలని ఏ అధికారైనా పనిలో అలసత్వం వహిస్తే సహించేది లేదని నన్ను నమ్మి నాకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకూడదని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. కేదార్నాథ్ మిండా హరి.ఆళ్ల నాగేశ్వరరావు.నార్లపాటి రాములు. వేముల భారతి ప్రతాప్.పణి. బూసి పాండురంగ.బండారుమహేష్. దాది వెంకటేశ్వరరావు. తాసిల్దార్ కృష్ణ ప్రసాద్. ఆర్ఐ కృష్ణ. ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు జ్ఞాపికలతో ఉపాధ్యాయులను సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు సాంబరాజు మేడి శేంబయ్య గౌడ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను బోధించే 14 మందిప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం మాట్లాడుతూ చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, మండలంలోని పాఠశాలలకు అవసరమైన వాటి కొరకు చొప్పదండి లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తన వంతు సహకారం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ మామిడి రాజేష్ పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ పెద్ది లక్ష్మికాంతం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు వల్లాల క్రిష్ణహరి, కొల్లూరి ఆనందం, చింతల రవి, లయన్ సభ్యులు తొడుపునూరి లక్ష్మయ్య, సిరిపురం రాజు, తాటిపెల్లి శివకుమార్, బొల్లం సాంబమూర్తి ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల రెడ్డి జాగృతి అధ్యక్షునిగా దయాకర్‌రెడ్డి

**అక్షరవిజేత,రాయపోల్ :** రాయపోల్ మండల రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా రాయపోల్‌కు చెందిన గల్వ దయాకర్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు డీఎన్ రెడ్డి సంతకం చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డిల సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు తనను నియమించిన జిల్లా అధ్యక్షులు డీఎన్ రెడ్డికి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



అక్షర విజేత

# ప్రమాదంలో గాయపడిన విలేకరిని పరామర్శించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి ఈనాడు పత్రిక విలేకరి మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ సంఘటన తెలిసిన చెప్పండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాత్రికేయున్ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ కౌన్సిలర్ పెరుమాండ్ల గంగయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు

# ఆయా సంఘాలలో పర్యటించిన ప్రభుత్వ సలహాదారు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని అరుంధతి నగర్, దుబ్బ లో ఎస్సీ మాల సంఘం కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాల మహారాష్టియన్ కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాదిగ కమ్యూనిటీ హాల్ ను ప్రభుత్వ సలహాదారు మహ్మమ్ షబ్బీర్ అలీ గురువారం సందర్శించి మౌలిక సదుపాయాల కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీని ఇవ్వడమే కాకుండా, మైనార్టీ కమ్యూనిటీ హాల్ కి 5లక్షల రూపాయలు మంజూరు చేసారు.

# 72 కేసుల మద్యం నిర్వీర్యం చేసిన పోలీసులు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :**గత సంవత్సర కాలంలో



ఎన్ఫోర్స్మెంట్ లో పట్టుబడిన మద్యం.డిప్యూటీ కమీషనర్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ నల్గొండ ఉత్తర్వుల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధ్వర్యంలో పట్టణ సీఐ , ఎస్ ఐ పట్టణ పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు మద్యాన్ని సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ వెనకాల క్రింద పోసి నిర్వీర్యం చేశారుజిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ వారి ఉత్తర్వుల మేరకు 72 కేసుల్లో మద్యం బాటిళ్లను పగులగొట్టి నిర్వీర్యం చేశాం అని పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపినారు. దీని విలువ అందాజుగా 2.5 లక్షలు విలువ ఉంటుంది అని సీఐ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మ నాయక్ ఉన్నారు.

# త్వరలో సీఎం చేతుల మీదుగా ఇండోర్ స్టేడియంకు శంకుస్థాపన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** త్వరలో నిజామాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 8 ట్రాక్ లతో స్టేడియం ఏర్పాటుతో పాటు ఇండోర్ స్టేడియంకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర అలీ పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని అధికారులతో కలిసి గ్రౌండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పట్టణ నడిబొడ్డులో ఉన్న క్రీడా ప్రాంగణ స్థలాన్ని గత ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అమ్మివేయాలని చూసిందని, ఎందరో పోరాటం చేసి ధర్నాలు చేసి ప్రభుత్వంతో కొట్లాడి స్థలాన్ని అమ్మకుండా ఆపామన్నారు. మీ పోరాట ఫలితంగా స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసుకుందామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం హకీంపేట్ లో 200 ఎకరాల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణలోని క్రీడాకారులకు ఇది ఒక శుభ వార్త అని, మీరు విశ్వ క్రీడల్లో ఛాంపియన్ గా నిలిచే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఇక మీ పిల్లల్ని ఛాంపియన్లుగా చూడొచ్చని అన్నారు. మనదేశంలో స్పోర్ట్స్కి అంత ప్రాధాన్యత ఇవ్వరనే అపవాదు ఉందని, స్కూళ్లల్లో పిల్లలకు చదువులు తప్ప, ఆటలపై తల్లితండ్రులు ప్రత్యేక దృష్టిని పెట్టేలా వ్యవహరించని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో ఒలంపిక్స్ వంటి విశ్వవేదిక క్రీడల్లో మన దేశానికి పెద్దగా పతకాలు రావటం లేదన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ



ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇక్కడే పెట్టాలని భావిస్తున్నమన్నమని, వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయన్నారు. ఈ స్పోర్ట్స్ హబ్‌లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా ఉండేలా ఏర్పాట్లు చేయనుమన్నారు. ఇక్కడ కూడా ఒలంపిక్స్ స్థాయి ప్రమాణాలతో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేసుకుందామని, ఇక్కడ అరకోర సదుపాయాలతోనే ప్రపంచ సాయి క్రీడాకారులుగా మాలావత్ పూర్ణ, నికత్ జరీన్, హుసమోద్దీన్, ఎండల సౌందర్య నిలిచారని ఆయన గుర్తుచేసారు. ఒలంపిక్ స్థాయిలో శిక్షణ ఇచ్చి దేశంలోనే నిజామాబాద్ కు ప్రత్యేక స్థానంలో నిలుపుకుందామన్నారు.

# ఘనంగా పునీతా మథర్ థెరిసా వర్ధంతి వేడుకలు..

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** కాజిపేట ఫాతిమా నగర్ పారీష్ కౌన్సిల్ %d%మథర్ థెరిసా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పునీత మాథర్ థెరిసా 27వ వర్ధంతి మరియు 8వ పునీత పట్ట వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని మథర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేసి, నివాళీలు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పిఠాధిపతి మహా పూజ్యా డా. ఉడుముల బాల,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఎన్నివేల కోట్లు ఉన్న సమాజ సేవచేసే తత్వం లేకుంటే బ్రతికిన వృదానే,మథర్ థెరిసా లాంటి మహెూన్నతమైన మాతృమూర్తి కదలాడిన నేలపై మనలో మార్పు రాకుంటే వృధా అని భావిస్తున్న. భవిష్యత్ తరాలకు హింస మార్గాలలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, మథర్ థెరిసా ఎంచుకున్న మార్గంలో రాబోవు తరాలు నడవాలని కోరుకున్నారు. మథర్ థెరిసా సేవ, జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ప్రచురణ చేసి విద్యార్థులకు బాల్య దశలోనే అభ్యసించేలా చేయాలని కోరారు.

ప్రపంచంలో కల్మషంలేని ప్రేమ తల్లిది మాత్రమేనని నమ్మే వ్యక్తుల్లో నేను ఒకరినని,అటువంటి తల్లి పేరును ముందుగా పలుకుతూ మథర్ థెరిసా అని పిలుస్తున్నమాని గుర్తు చేశారు. 12ఏళ్ల వయసులోనే సేవ భావాన్ని కలిగి నిరుపేద, అనాధ పిల్లలకు అండగా ఉన్నటువంటి మథర్ థెరిస్సా గారి వేడుకలో పాల్గొనడం చాలా చాలా సంతోషంగా ఉందన్నారు.ఫాతిమనగర్ మథర్ థెరిసా విగ్రహ స్థలంలో ఉన్న పార్క్ అన్యాక్రాంత్యానికి గురైందని దృష్టికి తీసుకుని రావడంతో తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపుతానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గారిని మత పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు అందరు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురువులు, మఠకన్యాలు,నగర ప్రముఖులు పాల్గొన్నారు.




# గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

## విద్యార్థి దిశ చాలా కీలకం

## గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా

**అక్షర విజేత గజ్వేల్ :**గజ్వేల్ గీతాంజలి జూనియర్ కాలేజ్ గజ్వేల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్/ పోక్సో/ షీటీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, మరియు గజ్వేల్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు.



విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో మరియు యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించవద్దు సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుద్దామని ప్రతిజ్ఞ చేయించారు.మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం గీతాంజలి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి గజ్వేల్ సిఐ సైదా కు మరియు షీ టీమ్ బృందాన్ని శాలువతో సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గీతాంజలి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మదుసుదన్ రెడ్డి,గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ శ్యామల, లావణ్య , కానిస్టేబుళ్లు రాంచంద్రారెడ్డి, మహేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఏసోబు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామానికి చెందిన సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మాచర్ల



ఏసోబు అలియాస్ జగనన్న మహారాష్ట్ర- ఛత్తీస్‌గఢ్ బార్డర్ లో జరిగిన ఎన్కౌంటర్లో మృతిచెందగా నేడు వారి స్వగ్రామం టేకులగూడెం లో వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్‌విరి వెంట స్థానిక 64 వ కార్పొరేటర్ రాధికా రెడ్డి గ, కాజీపేట దర్గా %ూాజూ% చైర్మన్ ఊకంటి వనం రెడ్డి , మల్లారెడ్డిపల్లి %ూాజూ% చైర్మన్ జక్కు రమేష్ గౌడ్ , పోలేపల్లి రామ్మూర్తి, శేఖర్, దయాకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నాయిని పరామర్శ.



**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** హనుమకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ గారి సతీమతీ కీ. శే తాడిశెట్టి నీరజ నిన్న పరమవదించగా నేడు హనుమకొండ కొత్తూరు జెండాలోని వారి స్వగృహంలో నీరజ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యాసాగర్ గారికి మనోధైర్యం చెప్పిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో మహిళా మృతి



**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** జిల్లాలోని ములుగు రోడ్డు వద్ద వున్నా అజరా హాస్పిటల్ నందు వైద్యం వికటించి మహిళా మృతి, హాస్పిటల్ లో మహిళా తరుపున బంధువుల ఆందోళన చేపట్టారు,హార్ట్ చికిత్స నిమిత్తం అజరా హాస్పిటల్ లో జాయిన్ అయినా మహిళా, ఆపరేషన్ అనంతరం మహిళా మృతి చెందిందని బంధువులు ఆరోపించారు,వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మహిళా మృతి చెందినటు హాస్పిటల్ ఎదుట మృతిరాలి బంధుల ఆందోలనా చేపట్టారు తమకు నాయ్యం చేయాలంటూ బంధువుల డిమాండ్ చేసారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

**-ప్రభుత్వ సలహదారు షబ్బీర్ అలీ**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర ఉంటుందని, అందుకని ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రభుత్వ సలహదారు మహ్మద్ షబ్బీర్ అలీ పేర్కొన్నారు. నగరంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించన అనంతరం లిటిల్ జెమ్స్ హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బతకలేనివారూ బడిపంతులు అనే వారని, ప్రస్తుతం బతుకు నేర్పిన వాళ్ళు బడిపంతులు అయ్యారని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులది ప్రత్యేక పాత్ర ఉంటుందని, జీవితంలో మొదటి గురువు తల్లి, అక్కడి నుంచి పాఠశాలలో మీకు విద్య నేర్పిన ప్రతి గురువు మీ జీవితంలో మీ ఎదుగుదలకు కారకులేనని అన్నారు. మనకు జ్ఞానాన్ని బోధించి, ముందుకు సాగడానికి సన్మార్గ బోధన చేసేది గురువని, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మనమంతా సెప్టెంబర్ 5న టీచర్స్ డే



జరుపుకుంటామని తెలిపారు. సమున్నత జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల పాత్ర అనిర్వచనీయమని కొనియడారు. దేశానికి జ్ఞాన సంపన్నులైన, అంకితభావం కలిగిన యువతను అందించేందుకు పాఠశాల, కళాశాల దశల నుంచే బోధన బాధ్యతల్లో ఉన్నవారు తపిస్తారని అన్నారు. ఉపాధ్యాయుల గౌరవ మర్యాదలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అయిపోయిందని, యువతను మాదక ద్రవ్యాల వైపు వెళ్లకుండా పరిరక్షించే బాధ్యత, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేది ఉపాధ్యాయులదేనని అన్నారు.

## ఘనంగా వన ముత్యాలమ్మ బోనాల మహోత్సవం

**డప్పు చప్పుళ్ళ బోనాలతో భారీ ర్యాలీ**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:**ఆలయానికి చేరుకున్న గౌడ కుటుంబాలువనముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలనీ వేడుకోలుసూర్యాపేట కేంద్రంలోని పాత ఎస్పీ కార్యాలయం సనీ ఫంలోని వన ముత్యాలమ్మ అమ్మవారికి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కల్లు పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయం నుంచి మాద నవీన్ రేవతిలు మొదటి బోనంతో డప్పు చప్పుళ్ళ నడుమ పట్టణానికి చెందిన కల్లుగీసే గీతా కార్మికుల బోనాలతో కలసి భారీ ర్యాలీతో ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎల్లూరి గోవింద్, ప్రధాన కార్యదర్శి గునగంటి కృష్ణలు మాట్లాడుతూ కల్లుగీసే గీత కార్మికులు.తర తరాలుగా వన ముత్యాలమ్మకు బోనాలు సమర్పించడం అనవాయితీగా వస్తుందన్నారు. వన ముత్యాలమ్మ దీవెనలతో గౌడ కుటుంబాలన్నీ చల్లగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కోశాధికారి కెక్కిరేణి సత్యనారాయణ, డైరెక్టర్లు బొమ్మగాని మారయ్య, పొడిశెట్టి వెంకన్న, ఐతగాని జనార్ధన్, ఎల్గూరి లక్ష్మి, కప్పల శశిరేఖ, మాద నవీన్ రేవతి, బత్తుల సైదులు(మాస్) తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం పర్యావరణంపై అవగహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ (రెవెన్యూ) అండ్ అదనపు కలెక్టర్ అంకిత్ (లోకల్ బాడిస్), మంద మకారందు (మున్సిపల్ కమిషనర్) పాల్గొన్నారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టిజిపిసిబి నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటోట్రాలీల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రింట్, ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు టిజిపిసిబి సిద్దమౌతుందన్నారు. మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణపై



పాఠశాలలో, కళాశాలల్లో క్వీజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహలు తయారిపై శిక్షణ, ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్ లలో హెూర్డింగ్ లు మట్టి గణేష్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణ పై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతోందన్నారు. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి, చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు, భక్తులు నడుము బిగించాలాని ఆయన కోరారు. మట్టితో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఆయన అన్నారు.

## జల్ పల్లిని ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే గత పాలకులు వాడుకున్నారు

**మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం**

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన గారి లక్ష్మారెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి మున్సిపాలిటీలో డ్రైనేజీ, రోడ్ల దుస్థిపై కాంగ్రెస్ నేత ఆవేదన.మహానగరాన్ని గత పాలకులు మాయ చేశారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆవేదన వ్యక్తం చేశారు. జల్ పల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని కేఎల్‌ఆర్ అన్నారు. హైదరాబాద్ నగరానికి దగ్గర ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీని ఓటుబ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.మురికి కంపుతో దోమలు, దుర్వాసనతో బాధపడుతున్నామని కిచ్చెన్నగారికి మహిళలు ఫిర్యాదు చేశారు. డ్రైనేజీ వ్యవస్థను బాగుచేశాక రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు కేఎల్ఆర్. అనంతరం బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ లీడర్లు సహా సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కౌన్సెలర్ బుడమల యాదగిరి, యూసుప్ ఖాద్రీ, నవీన్ గౌడ్, యూసూప్ పటేల్, మస్నా రవి, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి సహా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

విద్యార్థి దిశ చాలా కీలకం

సమయాన్ని వృధా చేయవద్దు చాలా విలువైంది సమయం

తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి

మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యం – చేర్యాల సిఐ ఎల్ శ్రీను





**అక్షర విజేత, కొమురవెల్లి:** శ్రీ గాయత్రి హై స్కూల్ చేర్యాల గజ్వేల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి మంగళవారం రోజు అవగాహన కల్పించిన చేర్యాల సిఐ శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం. ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించవదు సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుద్దామని ప్రతిజ్ఞ చేయించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం గీతాంజలి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి గజ్వేల్ సిఐ సైదా కు, షీ టీమ్ బృందాన్ని శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అక్బర్ అలీ, హుస్నాబాద్ షీటీమ్ బృందంసదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేదీ గురువే

**అక్షర విజేత, మోర్తాడ్ :** ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేదీ గురువేనని మోర్తాడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల లయన్స్ కార్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం మోర్తాడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు జన్మనిస్తే, పాఠశాలల్లో చేర్పించిన తర్వాత ఉపాధ్యాయులు తమ పిల్లల, విద్యార్థుల భవిష్యత్తును ప్రపంచంలోనే అత్యుత్తమ శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, అత్యుత్తమ ఉన్నత స్థాయిలో తమ పిల్లలు, విద్యార్థులకు విద్య బోధించి ప్రపంచానికి, మేధావులుగా అందించే ఉపాధ్యాయులే విశ్వంలో గురువులని ఆయన కొనియాడారు. అధ్యక్ష కార్యవర్గ సభ్యులు లయన్స్ క్లబ్ మోర్తాడ్ వారి ఆధ్వర్యంలో ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల ప్రోగ్రాం చైర్మన్ కొప్పుల రాజశేఖర్, కోశాధికారి పబ్బసంజీవ్, భోగ ఆనంద్, మామిడాల మనోహర్, ఎలాల రాజ్పాల్, చౌక్కాయి గంగారెడ్డి, ఏలాల భూమారెడ్డి, కొదురుపాక ప్రవీణ్, రంగు గిరీష్ గౌడ్, హజారి వినోద్, దడివే నవీన్, తీగల రమేష్, ఏలాల మోహన్, కడపటి రాజేశ్వర్, నిమ్మ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల కలలను నిజం చేసే ప్రత్యక్ష దైవం గురువు

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**ఏ విద్యార్థి అయిన ప్రయోజకుడు కావాలంటే వారి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. విద్యార్థుల జీవితాల్లో విజ్ఞానమే వెలుగులు నింపే వారే ఉపాధ్యాయులు.. సెప్టెంబర్ ఐదు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిరంలో ఘనంగా వేడుకలు జరిగాయి.. ప్రధానోపాధ్యాయులు బంజ వీరప్ప మాట్లాడుతూ భారత మొదటి ఉపరాష్ట్రపతి రెండవ రాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారు.. ప్రేమ ఆప్యాయత చిహ్నం గా నిలిచే గురువు విద్యార్థులకు కలలు నిజం చేసే ప్రత్యక్ష దైవం అన్నారు.. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి అన్ని విధాల ముందుకు నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేదని భారతీయ సనాతన సంస్కృతి మూలాలతో ఏర్పడిన ఈ సరస్వతి శిశు మందిరంలో క్రమశిక్షణ తో పాటు జాతీయ భావాలు కలిగిన వ్యక్తులను తీర్చిదిద్దడంలో నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు.. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ పోషకులు విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు.. పాఠశాల అధ్యక్షుడు దాది గారి గంగాధర్, జంగం రాఘవులు, క్రాంతి లాల్, బుడాల సాయిలు, ఉపాధ్యాయులు వీరప్ప, జైహింద్ రెడ్డి, శ్రీనివాస్ మాతాజీలు పాల్గొన్నారు.




# మర్కుక్ మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం. మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ ఉప సర్పంచ్ మొర్సా శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి, గాద్దాల ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం అదితి హాస్పటల్ ప్రజ్ఞాపూర్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో 203 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు చెకప్ చేసి అవసరమైన వారికి మందులు టానికులు ఉచితముగా పంపిణీ చేశారు. ఈ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు మరియు హెల్త్ ఇన్సూరెన్స్ లు గుర్తింపు గలవు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్. అక్షిత మార్కెటింగ్ మేనేజర్ కళ్యాణ్ .సాయి తేజ. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# ఏసోబ్ కి విప్లవ జోహార్లు అర్పించిన మాజీ చీఫ్ విప్

బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యులు, కామ్రేడ్ ఏసోబ్ అలియాస్ రణదేవ్ దాదా నిన్న జరిగిన ఎన్కౌంటర్ లో వీర మరణం పొందగా... వారికి విప్లవ జోహార్లు అర్పించిన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్. కామ్రేడ్ ఏసోబ్ గారి స్వగ్రామం టేకులగూడెం నందు అంత్యక్రియలు నిర్వహించగా, హాజరయ్యారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి... సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# మాజీ రాష్ట్రపతి జయంతి

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుక సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించినారు. సహా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి గంగిడి దామోదర్ రెడ్డి, కంచర్ల నారాయణ రెడ్డి భారత దేశానికి వారు చేసిన సేవలను కొనియాడినారు, ఒక ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించిన దేశానికి రాష్ట్రపతి చాలా గొప్పవిషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, ఆడిటర్ వనం బుచ్చయ్య,కార్యవర్గం సభ్యులు జంపాల యాదగిరి,మోటమర్రి పురుషోత్తం, ప్రభాకర్, అలంపల్లి శ్రీనివాసులు తదితరులు పాలుగోన్నారు.

# జిజిహెచ్ లో ఉపాధ్యాయ దినోత్సవం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ నిజామాబాదులో జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ విద్యార్థులు, జూడ విద్యార్థులు ఆద్వర్యంలో ఉపాధ్యాయ దినత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ ను శాలువాతో సన్మానించారు.

# దోనిపాముల లో ఋణ మాఫీ సర్వే

**అక్షర విజేత, చండూరు :** చండూరు మండలంలోని దోనిపాముల గ్రామంలో గురువారం ఇంచార్జి ఏఓ భూతరాజు నాగార్జున రేషన్ కార్డు లేని కారణంగా ఋణ మాఫీ కానీ రైతుల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ ఋణం మాఫీ కానీ రైతులు అందరు తమ కుటుంబ సభ్యుల వివరాలు దరఖాస్తు ఫారం లో నింపి నేరుగా వ్యవసాయ అధికారికి సమర్పించాలని సూచించారు. అనంతరం యాప్ నందు కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఫోటోను అప్లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ పద్మజ మరియు రైతులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

## ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య



**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :** నగరంలోని న్యాల్ కాల్ రోడ్డులో నివాసం ఉంటున్న పుదారి లింగమని (49) గురువారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వివరముల్లోకి వెళ్లితే మృతురాలు పుదారి లింగమని భర్త ఈమె భర్త బోజారం గత మూడు సంవత్సరాలు క్రితం అనారోగ్యంతో చనిపోయినాడు. అప్పటి నుండి మనస్తాపం చెంది బాధపడుతూ ఆరోగ్యం క్షీణించి దవాఖానలో చూపించిన తగ్గకపోగా మానసికంగా ఆలోచిస్తూ జీవితంపై విరక్తి చెంది బాత్రూంకి వెళ్లి బాత్రూంలో పైన గల ఇనుప పైపుకు తన చీరతో ఉరి వేసుకుని వేలాడుచుండగా కొన ఊపిరితో ఉన్న ఆమెను కూతురు, వారి బంధువులు క్రిందకిదించారు. అనంతరం 108 అంబులెన్స్ లో నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా ఆలోపే మరణించినదని డ్యూటీ డాక్టర్ చెప్పినారు. మృతురాలు పెద్ద కూతురు పూదరి ప్రశాంతి దరఖాస్తు ఇవ్వగా, నాల్గవ టౌన్ ఎస్ఐ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం అనంతరము శవాన్ని బంధువులకు అప్పగించారు.

## మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్




**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ కుటుంబ సభ్యులతో కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి వారిని మంగళవారం రోజు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమములో ఆలయ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, కొమురవెల్లి ఎస్ఐ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి హరి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అశోక్ యాదవ్ తల్లి భూమవ్వ మరణించడంతో వారి కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేందర్, మాజీ సర్పంచ్ భానుప్రకాష్, మాజీ ఎంపీటీసీ మధుసూదన్, బిఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, బొనగిరి రమేష్, ఇట్టేడి రాజు, నర్సయ్య, నరేష్ పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో వినాయక ఉత్సవ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం



**అక్షర విజేత గజ్వేల్:** మర్కుక్ మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సై దామోదర్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవ కోఆర్డినేషన్ కమిటీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో మండల ఎమ్మార్వో ఆరీఫా, ఇరిగేషన్ ఏఈ, పంచాయతీ సెక్రెటరీలు మరియు గ్రామాలకు నియమించ బడ్డ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులు మాట్లాడుతూ వినాయక చవితి కి సంబంధించిన ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలో సంబంధిత అధికారులకు సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎవరు కూడా సొంత ఇంటి నుండి కరెంటు వేసుకోవద్దని,కరెంటు సప్లై కావాలంటే విద్యుత్ సిబ్బందికి తెలియజేసి డిడి తీసుకొని కరెంటు సప్లై తీసుకోవాలని,అలాగే పోలీసు వారు ప్రవేశపెట్టిన ఆన్లైన్ యాప్ లో మీ యొక్క వినాయక మండపాల వివరాలు తెలియపరచాలని మర్కుక్ ఎస్ ఐ దామోదర్ అన్నారు. వినాయకమండపం వద్ద రోజు ముగ్గురి కంటే ఎక్కువ నిద్రించాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సహాయపడతారని అన్నారు. పోలీసులు ఎలక్ట్రిసిటీ సిబ్బంది వినాయక మండపాలు పెట్టిన దగ్గర నుండి నిమర్జనం వరకు కూడా పర్యవేక్షిస్తారని అలాగే మండపాలలో దీపాలు పెట్టి అజాగ్రత్తగా ఉండకూడదని మండప యాజమాన్యులకు తెలియజేయాలని అన్నారు. వినాయక మండపాల యజమానులు శోభాయాత్ర నిర్వహించే సమయంలో కానీ వినాయకున్ని తీసుకొచ్చే సమయంలో డ్రైవర్ మద్యం సేవించి వాహనాలు నడపకుండా చూసుకునేలా భక్తులకు అవగాహన కల్పించాలని అన్నారు.

## తల్లి తండ్రి తర్వాత స్థానం గురువులదే.

**చండూరు సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి. వెంకన్న.**



**అక్షర విజేత, చండూరు :** నిజ జీవితంలో తల్లి తండ్రి తరువాత స్థానం గురువులదే అని చండూరు సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న అన్నారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను సత్కరించి, గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ నిజం జీవితంలో తల్లి తండ్రి తర్వాత స్థానాన్ని పొందినటువంటి గురువులను మనం జీవితాంతం గుర్తుంచుకోవాలని, వారు చెప్పే మాటలను ఆదేశాలుగా స్వీకరిస్తూ మన నిజ జీవితంలో వాటిని పాటించడం ద్వారా అత్యంత ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చని తెలిపారు. అనంతరం ఆయన విద్యాభ్యాసం సమయం లో బోధించిన గురువులను మరియు పాఠశాలలోని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపల్ వినయ్ కుమార్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకి లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా అందించే నష్టపరిహార చెక్ లను అందజేసిన కలెక్టర్ కలెక్టరేట్ సిబ్బంది



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి:** బయోమెట్రిక్ హాజరు వివరాలను ఆకస్మికంగా తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకి లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా అందించే నష్ట పరిహారం కుటుంబ సభ్యులకి ఆర్థిక భరోసాన్ని కల్గిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం జిల్లా కార్మిక కార్యాలయంలో కోదాడ మున్సిపాల్టీ, బాలాజీనగర్ కి చెందిన గంట అంజయ్య అనే లారీ డ్రైవర్ యాక్సిడెంట్ లో మరణించినందున వారికి లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా గంట అంజయ్య భార్య రాజ్యం కి 2. 0 లక్షల చెక్ ని,కుమారుడు రామరాజు కి 1.10 లక్షల చెక్ ని, కుమార్తె మణికంఠ కి 3.0 లక్షల చెక్, మొత్తం 6.10 లక్షల రూపాయల విలువ గల 3 చెక్ లను కలెక్టర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల చట్టం పై పలు వివరాలను కలెక్టర్ అధికారులను అడిగినారు.అంతకుముందు కలెక్టరేట్ లోని సిబ్బంది అందరు తప్పకుండా ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరు ని నమోదు చేసుకోవాలని,సిబ్బంది రోజు వారి హాజరు వివరాలను కలెక్టర్ పరిశీలించారు.అలాగే రైతు రుణ మాఫీ పై రైతుల సందేహాలు తీర్చుటకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ని పరిశీలించి రోజు వారి కాల్స్ వివరాలను అడిగి తెలుసుకొని రైతులు ఫోన్ చేస్తే సంబంధిత మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జగదీష్ కుమార్, సందీప్, విజయలక్ష్మి,అర్షద్, శ్రీనివాస్, షరీఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం హత్యాయత్నం చేసిన వారికి కఠినంగా శిక్షించాలి

**జనసేన పార్టీ నాయకుడు చందు నాయక్..**



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సేవాలాల్ బంజారా సంఘం విద్యార్థి భాగ రాష్ట్ర అధ్యక్షుడు కోర్ర చందు నాయక్ దేవరకొండ నియోజకవర్గ సేవాలాల్ బంజారా సంఘం కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కలకతలో డాక్టర్ మౌమిత జరిగిన సంఘటన మరువకముందే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జైనూర్ మండలం,ఉస్సేగాం గ్రామానికి చెందిన గిరిజన ఆదివాసి గోండు మహిళాను అక్కడి ఒక వర్గానికి చెందిన మద్దుమ్ అనే ఉన్మాదితో పాటు మరికొంతామంది కలిసి మహిళను అత్యాచారం,అపై దాడి,హత్యాయత్నం చెయ్యడం దారుణమని అన్నారు వారికి కఠినంగా శిక్షించాల్సిందిగా కోరుతూ ఈవిషయని చొరవతీసుకొని గిరిజన మహిళకి న్యాయం చేయాలనీ ప్రభుత్వని డిమాండ్ చేశారు. దేవరకొండ నియోజకవర్గం సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం నాయకులు మంగు నాయక్ తులసిరం నాయక్ వినోద్ నాయక్ పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణం లో గొప్ప పాత్ర ఉపాధ్యాయు పాత్ర...







## సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

## -వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె. ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే గురువులు ఎంతో సంతోషపడతారని పేర్కొన్నారు. ప్రతి విజేత కూడా తన విజయానికి కారణం గురువులే అని చెబుతుంటారని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేది ఉపాధ్యాయులేనని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను మరింత మెరుగు పరిచే విధంగా గురువులు తోడ్పాటునందించి ఉన్నత స్థాయికి చేరడంలో కృషి చేస్తారన్నారు. కరోనా సమయంలో పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇవ్వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. విద్యార్థులను సమగ్ర మూర్తిమత్వంతో గురువులు తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నవారికి అభినందనలు తెలియజేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది గురువులేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ఉపాధ్యాయుల సహకారం కూడా ఎంత ఉందన్నారు. రాబోయే రోజులలో కొత్త వరంగల్ ను చూడబోతున్నారని తెలిపారు. కొత్త వరంగల్ ను చూడడంలో ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా సభాధ్యక్షత వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే అది ఉపాధ్యాయులతోనే సాధ్యమని పేర్కొన్నారు. సమాజంలోని వివిధ వర్గాలు ఉపాధ్యాయుల పైన ఎంతో నమ్మకం కలిగి ఉంటారని తెలిపారు. ఉపాధ్యాయులు చేసే సేవలను కొలువలేమని , సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందన్నారు. గురువులు అందించిన ప్రోత్సాహంతోనే ఈ స్థాయిలో మీ ముందున్నానని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈ స్థాయిలో ఉండడానికి తన గురువులే కారణమని తెలిపారు. తాను డాక్టర్ అవుదామని అనుకున్నానని, కానీ కాలేకపోయానని చెప్పారు. తన గురువు కొమురయ్య జాతీయస్థాయి లో క్రీడాకారునిగా రాణించేలా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. సమాజంలో ఎవరి నుంచి ఏమీ ఆశించని ఉద్యోగం ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని అన్నారు. అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు నడిపించే వారే గురువులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య...మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించే విద్యనే అన్ని రంగాల్లో రాణించేలా తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు . జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరాయని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్రగతి నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివరించారు. ఉత్తమ పనితీరుతో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 31మంది ఉపాధ్యాయులను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించి అభినందనలు తెలియజేశారు. హనుమకొండ లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాల విద్యార్థులు చేసిన స్వాగతం నృత్యం, పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు నిర్వహించు ఉత్సవ కమిటీలు రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు ఎస్సై వీరన్న

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మద్దిరాల మండల పరిధి గ్రామాలలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకొనుటకు ప్రతి విగ్రహానికి పోలీస్ వారి నుండి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకొని ఉండాలి. మండపం రోడ్ కి అడ్డంగా పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దనీమండపానికి విద్యుత్ మరియు ల్యాండ్ ఓనర్ అనుమతులు తప్పనిసరి ఉండాలనీమండపం వద్ద షాట్ సార్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరిగిన ముందస్తు జాగ్రత్తగా మండపం వద్ద నీళ్ల డ్రమ్ము నిండా నీరు మరియు సంచులలో ఇసుక నింపి ఉంచాలని ఆదేశించారు అదేవిధంగామండపం వద్ద స్పీకర్లు ఉదయం 05.30 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే పెట్టాలి, మరియు



సౌండ్ తక్కువగా పెట్టాలి. సౌండ్ ఇతరులు ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని ..పండగ సందర్భంగా మీ మీ ఇళ్లల్లో సంతోషం ఉండాలి, కానీ విషాదం ఏర్పడే విదంగా ఉండకూడదని పండగ అంటే సంతోషం కదా అని ఇతరులను ఇబ్బంది పెట్టి మీరు సంతోష పాడరాదనీప్రతి మండపం వద్ద రాత్రి పగలు కాపలా ఉండేలా నిర్వాహకులు చూసుకోవాలి, అలా వీలు అయితేనే విగ్రహాలు పెట్టాలనిమద్యం సేవించి మండపం లొ ఉండకూడదనీ రాత్రి వేళల్లో, తాగుకుంటు మరియు పేకాట ఆడుకుంటూ ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారుమండపం వద్ద ఏదైనా సంఘటన జరిగినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఇవ్వాలని తెలిపారు

# కుమ్మరి తరుణ్ మిస్సింగ్ కేసు నమోదు

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం పిఎస్ పరిధిలోని కోళ్లపడకల్ గ్రామానికి చెందిన కుమ్మరి తరుణ్ తండ్రి శ్రీనయ్య కనిపించడం లేదంటూ వారి తల్లిదండ్రులు పిఎస్ లో కేసు నమోదు చేశారు. ఇంటిలో బయటికి వెళ్ళేటప్పుడు బ్లాక్ పాయింట్ రెడ్ కలర్ షర్టు వేసుకున్నాడని హైట్ 5.3 ఉంటాడని ఎవరికైనా కనిపిస్తే ఈ



మొబైల్ నెంబర్ కు 9849393809 సమాచారం అందించాలని మహేశ్వరం పోలీసులు తెలిపారు. మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం



**అక్షర విజేత మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వృద్ధులకు ఆయుష్మాన్ ప్రోగ్రాం జిల్లా వైద్యాధికారి వందన, వైద్యులు రాఘవేంద్ర, హెల్త్ స్టాప్ టి.గౌతమ్, కీర్తి లు వృద్ధులకు చికిత్సలు చేసి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కడపటి రాజశేఖర్, జక్కం సుభాష్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సహాయ సహకారాలు, భోజన వసతి కల్పించారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**అక్కడ విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సర్వేపల్లి



రాధాకృష్ణ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ రజియుద్దీన్, అధ్యాపక, మహిళా అధ్యాపక బృందం, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి నిర్వహించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతపై కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రిన్సిపల్ రజీయుద్దీన్ వివరించారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులుగా మారి ఇతర విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన చేసారు. బోధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో ఆయుష్ జిల్లా ప్రోగ్రాం అధికారిని వందన, వైద్యులు రాఘవేందర్, హెల్త్ సిబ్బంది టీ.గౌతమ్, కీర్తి, ఆశ వర్కర్లు వృద్ధులకు మలేరియా, మధుమేహం, మోకాళ్ళ, కీళ్ల నొప్పులు, రక్త పోటు, నడుము నొప్పి, అజీర్తి, కడుపులో మంట,మలబద్ధకం, అర్షమొలలు, దగ్గు, దమ్ము, ఉబ్బసం, స్త్రీ సంబంధిత వ్యాధులపై హోయ్ శాఖ ఆయుష్ శాఖ వైద్యులు, వైద్య సిబ్బందిఉచిత శిబిరంలో వైద్య చికిత్సలు నిర్వహించారు. ఉచితంగానే మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాఘవేందర్, వైద్య సిబ్బంది ఎం.సుమలత, జి.హర్ష, ఫార్మసిస్ట్ గౌతం రాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గిర్మాజి గోపి, మాజీ ఎంపీపీ లద్దు గంగాధర్, కాంగ్రెస్ నాయకులు జి.పి కార్యదర్శి శ్రీనివాస్, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సాహాలపై అవగాహన సదస్సు నిర్వహించిన మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు

## ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి

అక్షర విజేత మహేశ్వరం జరగబోయే వినాయక చవితి ఉత్సవాల యొక్క తగు జాగ్రత్తలు నిమిత్తం గా వివిధ గ్రామ పెద్దలతో కలిసి మరియు గణేష్ మండపము ఇన్చార్జిలతో కలిసి మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వర్షం కాలం కాబట్టి ఎలక్ట్రికల్ పోలు మరియు మండపం యొక్క ఎలక్ట్రానిక్ కి సంబంధించి దానికి ఎలక్ట్రిషన్ను పిలిపించి ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు అదే విధంగా 11 రోజులు లేదా తొమ్మిది రోజులు జరుపుకునే ఈ యొక్క గణేష్ చతుర్థి ప్రతి ఒక్కరూ నిష్ఠ నియమాలతో పూజలు చేసుకోవాలని ఎలాంటి చెడువేసనల దగ్గరికి వెళ్లకుండా అలాగే 11వ రోజు డీజే పెట్టుకోవడానికి పర్మిషన్ లేదంటూ సుప్రీంకోర్టు నుండి వచ్చిన






ఆదేశాల మేరకు డీజే పర్మిషన్ లేదు ఒకవేళ ఎవరైనా పెడితే డీజే సీజ్ చేయబడుతుందని తెలిపారు అదే విధంగా మండపం వద్ద రెండు బకెట్లను నీరు ఒక బకెట్ ఉసిక తప్పకుండా ఉంచుకోవాలని అలాగే ప్రతి ఒక్కరూ మహేశ్వరం మండలంలోని కొత్వాల్ చెరువు తండాను వినియోగించుకోవాలని అక్కడ క్రేన్ సహాయంతో గణేష్ ని నిమజ్జనం చేయడం జరుగుతుంది కావున ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు మహేశ్వరం రాచకొండ ఏసిపి లక్ష్మి కాంత్ రెడ్డి , మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకట్ రెడ్డి,ఎస్ఐ మధుసూదన్, ఎంపిడిఓ శైలజరెడ్డి,అప్కర్ సీఐ తిరుపతి రెడ్డి, ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ తదిరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




అక్షర విజేత గజ్వేల్ : గజ్వేల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గజ్వేల్– ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి పూల మొక్క, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ మనకు విద్య నేర్పే గురువులు దైవంతో సమానమని, ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, వారు చూపిన బాటలో పయనించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్– ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాద అనిత, జనరల్ సెక్రెటరీ తీరాల పద్మ, పిఆర్ఓ జగ్గయ్యగారి లత, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్, కోశాధికారి కాపర్తి సంతోష్ ప్రశాంత్, ఉమేష్, సిరిపురం సత్యనారాయణ పడకంటి రవి, బుస్సా సిద్దేశ్వర్, కాశీనాథ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



అక్షరవిజేత,గాంధారి:. గాంధారి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా సేవలందించి దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిని చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఉపాధ్యాయ లోకానికి ఎంతో గర్వకారణమని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయుడు జీవితాన్నిస్తాడు అందుకే మన సంస్కృతి ఆచార్యదేవోభవ అని గొప్ప స్థానాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు గురువు గొప్పతనాన్ని తెలిపే పాటలతో,ప్రసంగలతో అలరించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పుతూ మంచి క్రమశిక్షణ తో కూడిన నడవడికను బోధిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులు శాలువలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన శ్రీ రాజ పండిత్ మరియు మల్లేష్ గారికి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు

# అధికా వర్షాలకు పంట పొలాల్లో తగిన చర్యలు పాటించాలి

## ఎక్కువ మోతాదులో నీరు ఉంటే తొలగించడం మంచిది

## మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్:మర్కుక్ మండలంలోని ఇప్పలగూడెం , చేబర్తి గ్రామలలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి పరిశీలించారు. పత్తి పంటలో నీరు నిలువ వుండే పొలాల్లో అత్యంత వేగంగా పెరిగే ఈ పారా విల్ట్ అనేది ఒక భౌతికమైన రుగ్మత అని ఈ వ్యాధి సోకిన మొక్కల ఆకులు వాడిపోవడం మరియు మొక్కలు ఎండిపోవడం మొక్కల యొక్క ఆకులు రంగుమారడం దీని లక్షణాలు అని రైతులకు తెలియజేశారు. ఈ తెగులు విస్తరించేకొలది ఆకులు నుండి ఎరుపు రంగులోకి మారతాయి. ఈ పారావిల్ట్ ను “సడెన్ విల్ట్” అని కూడా పిలుస్తారని రైతులతో అన్నారు. ఇది పొలంలో చెదురుమదురుగా కొన్నిప్రాంతాలలో కనిపిస్తుంది. ఇది ఒకే నమూనాలో పొలంలో కనిపించదు. దీని లక్షణాలు ఇతర తెగుళ్ల లక్షణాలతో పోలిక ఉండడం వలన రైతులను అయోమయానికి గురిచేస్తుంది. పత్తి మొక్క ఎండిపోవడం మరియు రంగు మారిపోవడం దీని ముఖ్యమైన లక్షణాలు అని రైతులకు పలు సూచనలు సూచించారు. మొక్కల యొక్క ఆకులు రంగు కోల్పోవడం కాంస్య లేదా ఎర్రని రంగులోకి మారతాయి. తరువాత మొక్కల కణజాలం నిర్జీవమవుతుంది అని రైతులకు తెలియజేశారు. వేగంగా పెరిగే మొక్కలు మరియు అధికంగా పైఆకులు మరియు అధిక మొత్తంలో ప్రత్తి కాయలు వున్న మొక్కలలో ఈ రుగ్మత బాగా అధికంగా ప్రభావం చూపిస్తుంది అన్నారు. అనంతరం పత్తి పంటలో కాయలు మరియు ఆకులు ముందుగానే రాలిపోవడం లేదా కాయలు విచ్చుకుపోవడం



జరుగవచ్చు అని అన్నారు. వర్షపాతం తగ్గిన అనంతరం మొక్క కోలుకోవచ్చు కానీ దిగుబడి మాత్రం తగ్గుతుంది అని,పొలంలో నీరు నిలువ ఉండకుండా మురుగు నీటినీ పత్తి పంట నుండి తొలగించాలని మండల రైతులకు సూచించారు. వర్షపాతం తగ్గిన అనంతరం ఎదుగుదల దశలలో లేదా పొడి పరిస్థితులలో అవసరమైతే తప్ప మొక్కలకు తరచుగా కానీ అధికంగా కానీ నీరు పెట్టవద్దని అన్నారు. పంటను క్రమం తప్పకుండ గమనిస్తూ ఉండాలని,అధిక పెరుగుదలను నివారించడానికి అధిక మోతాదులలో ఎరువులను వాడడం మంచిది కాదు అని మండల రైతులకు పలు సూచనలు తెలిజేశారు. నివారణకు గాను రైతులు సాధ్యమైనంతవరకు మొక్కల వేర్లకు గాలి తగిలేటట్లు చూసుకోవాలని అన్నారు. అనంతరం లీటర్ నీటికి ఐదు గ్రాముల చొప్పున 19.19.19 ను మరియు లీటర్ నీటికి మూడు గ్రాముల చొప్పున కాపర్ ఆక్సి క్లోరైడ్ ను డ్రమ్ములో కలుపుకొని మొక్కల వేర్లు తడిచే తట్టు పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తానా అధికారులు రజినీకాంత్, విష్ణు వర్ధన్ మరియు రైతులు పాల్గోన్నారు.

# బహుజనులకు విద్యను అందించిన ఏకైక ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దేశంలోనే బహుజనులకు విద్యను అందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలని వారు కొనియాడారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే వల్లే దేశంలో విద్య మహిళలకు అందించడం వల్లే ఈరోజు దేశంలో అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం నాయకులు మల్లూరి రాజారాం, జాంబవ చామర్, కటికే శీను,



బాబురావు, దంత సంజయ్ కుమార్, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సురేందర్ పరామర్శలు

అక్షరవిజేత,గాంధారి :గాంధారి మండల గాంధారి గ్రామ ఉపసర్పంచ్ కొమ్ముల రమేష్ అమ్మ కొన్ని రోజుల క్రితం పరపదించారు. నేడు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అనంతరం



గాంధారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం సతీమణి అనారోగ్యంతో చికిత్స అనంతరం ఇంటికి వచ్చారని తెలిసి వారి ఇంటికెళ్ళి కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు, బలరాం నాయక్, మండల మైనారిటీ కో ఆప్షన్ ముస్తఫా, శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీనివాస్, గాంధారి టౌన్ అధ్యక్షుడు సంతోష్, జింగురు సురేష్, మల్లేష్, సాయిలు, శివాజీ, గంగారాం, ఫరూఖ్, ప్రేమ నాయక్, పరశు రామ్, పండిత్ తదితరులు పాల్గోన్నారు.

అక్షర విజేత

# సైబర్ నేరాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి

**ఖాతాదారులకు సేవలందించడమే పోచంపల్లి బ్యాంకు లక్ష్యం**

**పోచంపల్లి బ్యాంక్ అందిస్తున్న సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలి**

**కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా పోచంపల్లి బ్యాంకు సేవలు**

**ఖాతాదారుల భద్రతకు పోచంపల్లి బ్యాంకు భరోసా**

**పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 49 సర్వసభ్య సమావేశం**

**పోచంపల్లి బ్యాంకు చైర్మన్ తడక రమేష్**

**పోచంపల్లి బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్**



అక్షర విజేత మహేశ్వరంఖాతాదారులకు సేవలందించడమే పోచంపల్లి బ్యాంకు లక్ష్యం అని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 49 సర్వసభ్య సమావేశం గురువారం నాడు బ్యాంకు చైర్మన్ తడక రమేష్ ఆధ్వర్యంలో కర్నాటి కళ్యాణ వేదిక లో నిర్వహించారు ఈ సమావేశంలో ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ 31- 3- 2024 నాటికి బ్యాంకు సమీకరించిన వాటదనం 6.83 కోట్లు డిపాజిట్లు 203.35 కోట్లు మంజూరు చేసిన అప్పులు 122.01 కోట్లు అని అదేవిధంగా 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు వ్యాపారం 325.37 కోట్లకు చేరి 256.57 లక్షల నికర లాభం అర్జించిందని వాటాదారులకు 16% డివిడెంట్ చెల్లించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 31- 8 - 2024 నాటికి వాటాదనం 7.19 కోట్లు డిపాజిట్లు 204.23 కోట్లు మంజూరు చేసిన అప్పులు 144.22 కోట్లకు చేరిందని తెలిపారు. బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు రంగ బ్యాంకు బ్యాగులకు దీటుగా పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బ్యాంకు సేవలు అందిస్తుందని ఖాతాదారులందరూ బ్యాంకు అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఖాతాదారులకు బ్యాంకు సేవలందించుటకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. బ్యాంక్ అందిస్తున్న పిఎం జె జె పి వై, పి ఎం ఎస్ బి వై, జి జె పి ఏ, పాలసీలను ఖాతాదారులందరూ వినియోగించుకోవాలని , సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత సమాచారాన్ని పిన్ నెంబర్లను ఓటీపీలను ఎవరితో పంచుకోకూడదని ఖాతాదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం ఏల హరిశంకర్ సురపల్లి రమేష్ రాపోలు వేణు గుండు కావ్య కర్నాటి భార్గవి కొండమడుగు ఎల్ల స్వామి న్యూ ఇండియా ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో అందిస్తున్న జి జె పి ఏ క్లేమ్ మొత్తం లక్ష రూపాయలు ప్రమాదవశాత్తు మరణించిన శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన నోముల మల్లారెడ్డి వారి వారసులకు అందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మాజీ చైర్మన్లు చిట్టి పాలు శ్రీనివాస్, సీత దామోదర్, కర్నాటి బాలసుబ్రమణ్యం, వ్యవస్థాపకులు కొండ శంకరయ్య, సిద్ధమని రంగయ్య గౌడ్, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, సీత సత్యనారాయణ, భారత లవ కుమార్ , గత పాలకవర్గ సభ్యులు వ్యవస్థాపకులు ఖాతాదారులు వాటాదారులు తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలి...

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి**



అక్షర విజేత పటాన్చెరు ఇటీవల కురిసిన వర్షాల వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లడంతో ప్రజలు విష జ్వరాలతో మలేరియా, టైఫాడ్, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మెన్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోని బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ పొగ కొట్టించాలని అన్నారు.రోడ్లు, లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవడం వల్ల పెద్ద ఎత్తున దోమలు రావడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు దుర్వాసనకు దోమ కాటుకు గురై విష జ్వరాలు వస్తున్నాయని అన్నారు. ఈ విషయం స్థానిక దావకానాలలో ప్రజలు వస్తున్న తీరును చూస్తే అర్థమవుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం మూలంగా ప్రజలు విష జ్వరాల పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కి విన్నవించడం జరిగింది అన్నారు. వెంటనే దోమల నివారణకు, మురికి నీటి తొలగింపునకు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడం కు ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులుజార్జ్, శ్రీనివాస్ రెడ్డి, వీరస్వామి, రామకృష్ణపాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పర్యటించిన బాల్కొండ ఎమ్మెల్యే



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్, కమ్మర్ పల్లి లోని పలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో గురువారం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు. బాల్కొండ నియోజకవర్గంలో గల వేల్పూర్ రామలపేట్ మధ్యలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్ అండ్ బి రోడ్ తెగిపోయింది. కమ్మర్ పల్లి మండలం కోనసముందర్, ఆమీర్ నగర్ గ్రామాల మధ్య గల పిఆర్ రోడ్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. భారీ వర్షాల వల్ల కూలిపోయిన కల్వర్టులను, ధ్వంసం అయినా రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన సంబంధిత పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాల వల్ల కూలిపోయిన కల్వర్టులు, తెగిపోయిన రోడ్లను సంబంధిత అధికారులు వెంటనే నూతన పనులు చేపట్టి ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని జిల్లా, డివిజన్, మండల అధికారులను ఆదేశించారు. బాల్కొండ నియోజకవర్గంలోని పరిస్థితిని ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖ మంత్రుల దృష్టికి పరిస్థితిని తీసుకు వెళ్తానన్నారు. అధికారులు మాత్రం పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా, డివిజన్, మండల అధికారులు, ఆయా మండలాల తాసిల్దార్లు, కమ్మర్ పల్లి డిప్యూటీ ఇంచార్జ్ సుజాత, ఆయా మండలాల, ఆయా గ్రామాల బిఆర్ఎస్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం...




అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేవరకొండ బస్ స్టేషన్లో రెగ్యులర్ గా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే పలువురు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని గురువులను పూజించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



అక్షర విజేత, ఏర్గట్ల : ఏర్గట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సాధారణ ఉపాధ్యాయుడి నుండి క్రమ శిక్షణగా ఉంటూ, సమాజానికి సేవ చేస్తూ దేశంలోని అత్యున్నతమైనటువంటి రాష్ట్రపతి పదవిని పొందారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పిల్లలంతా, ఉపాధ్యాయులు చెప్పినటువంటి విషయాలను చక్కగా పాటిస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మునిరుద్దీన్, పవన్, రాజశేఖర్, సమిత, ఎస్.శ్రీనివాస్, విజయ్ కుమార్, రాజేందర్, రాజనర్సయ్య, ఇందిరా, గంగాధర్, ప్రవీణ్ శర్మ, జ్యోతి పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ కు బెస్ట్ అవార్డు



అక్షరవిజేత,చారకొండ:సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో గురువారం చారకొండ మండలం చంద్రయన్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూలూరి వెంకటరమణ కు లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులు రిటైర్డ్ ఆర్జెడి పి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందుకున్నారు. వారికికుటుంబసభ్యులు,ఉపాధ్యాయులు,చంద్రాయన్ పల్లి విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు కృతజ్ఞతలు చేశారు.

## మహనీయుల త్యాగాలు మరవద్దు ప్రిన్సిపల్ డాక్టర్...

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి ప్రసంగిస్తూ గురువులు ప్రత్యక్ష దైవాలని మహనీయుల త్యాగాలను మరువద్దని మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం అందరికీ ఆదర్శమని చెప్పారు. కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక

# పడగల్ సొసైటీలోనే విచారణ చేపట్టాలని సొసైటీ డైరెక్టర్ల డిమాండ్

-సొసైటీలోనే విచారణ చేపట్టిన అధికారి మురళి

అక్షర విజేత, ఆర్మూర్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పడగల్ సహకార బ్యాంకులో అవినీతి, అక్రమాలు, తవ్వినకొద్దీ పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నయి. గత కొన్నేళ్లుగా ఈ అక్రమాల పుట్టపై పడగల్ సొసైటీ విచారణ అధికారిగా నియామకమైన మురళి రహస్యంగా రికార్డులను పరిశీలించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా రైతుల, డైరెక్టర్ల సమక్షంలో విచారణ జరిపితే మరిన్ని అవినీతి, అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉందని స్థానిక సొసైటీ పరిధిలోని రైతులు పేర్కొంటున్నారు. తీగ లాగితే డొంక కదిలిన చందంగా మారింది. సుమారు గత 20 సంవత్సరాలుగా స్థానిక పాలకులతో కలిసి అధికారులు చేసిన అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. నేనంటే నేను కాదన్నట్లు ఒకరిపై మరొకరు నెట్టి వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పడగల్ సహకార అవినీతిపై ఆర్మూర్ డివిజన్ లో తీవ్రమైన చర్చ కొనసాగుతోంది. డివిజన్ లోని గతంలో తాళ్ల రాంపూర్, చౌట్పల్లి ఇటీవల సావెల్ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రస్తుతం పడగల్ సహకార సంఘం వంతు వచ్చినట్లయింది. ఉన్నత అధికారులు సహకార సంఘాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిక్కచ్చిగా విచారణ కొనసాగిస్తే ఈ అవినీతి డొంక పూర్తిగా బట్టబయలవుతుందని స్థానికులు అంటున్నారు. గత నెల క్రితం మాజీ సొసైటీ చైర్మన్ కొట్టాల చిన్నారెడ్డి సదరు అవినీతి అక్రమాలపై ఏకంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేయాల్సిందిగా జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ మురళి ని విచారణ అధికారిగా నియమించారు. పడగల్ సహకార సంఘాన్ని సందర్శించిన విచారణ అధికారి మురళి గత నిన్నటిలోగా సొసైటీ రికార్డులను స్వాధీన పరచాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఒక్కసారి ఉలిక్కిపడ్డ స్థానిక కార్యదర్శి తో పాటు చైర్మన్ లు రికార్డులను అప్పగించేందుకు నాన అవస్థలు పడ్డారు. ఓ దశలో పూర్తిస్థాయి రికార్డులు లేకపోవడంతో అవాక్కయ్యారు. పడగల్ సహకార సంఘానికి సంబంధించిన రికార్డులు గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న డిసిఒ సింహాచలం వద్ద ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. విచారణ అధికారి సొసైటీలో విచారణ ప్రారంభించిన తర్వాత కూడా సదరు కనుమరుగైన రికార్డుల కోసం డిసిఓ సింహాచలం చుట్టూ స్థానిక సెక్రటరీ మోహన్ తిరుగులాడటంపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సొసైటీలో ఉండాల్సిన రికార్డులు డిసిఒ కార్యాలయంలో ఉండడం పై సదరు అధికారి వద్ద నుంచి జవాబు కరువైంది. ఎట్టకేలకు రికార్డులు స్వాధీన పరుచుకున్న అధికారి మురళి స్థానికంగా కాకుండా జిల్లా కేంద్రంలో విచారణ జరపడంపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో విచారణ పక్కదారి పట్టే అవకాశం ఉందని భావిస్తున్న స్థానిక రైతులు పడగల్ లోనే విచారణను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.



# సీఎం, కలెక్టర్ అయిన జాంతానై

-లోకయుక్తలో ఫిర్యాదు చేసిన న్యాయం జరిగేనా..?

అక్షర విజేత, ఆర్మూర్ : సామాజిక సేవ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో తనపై ప్రైవేట్ కేసును ఆసరాగా చేసుకొని, ప్రమోషన్ ఇవ్వకుండా డిఈఓ దుర్గ ప్రసాద్ వేధిస్తున్నారని ఏం.రణవీర్ గురువారం ఆర్మూర్ లో ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కేస్ లు ఉన్నప్పటికీనీ ప్రమోషన్ కు అర్హులేనని, ప్రభుత్వ జిఓ లు ఉన్నప్పటికీ, వాటిని డిఈఓ దుర్గ ప్రసాద్ అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే ఆయనో బ్రిటిష్ సామ్రాజ్య%శీ% నియంతలాగా శాసించే జిల్లా విద్యాశాఖ అధికారి, ఈయన సర్వోన్నత స్థానం ఇచ్చిన తీర్పులంటే గిట్టదు, జిఓ లాంటి జాంతేనై, పైగా సీఎం అయిన, కలెక్టర్ అయిన ఉన్నతాధికారు లైన బేకతర్ చేస్తారని ఆయన ఆరోపించారు. సదరు అధికారితో వివరాలు తెలుసుకు%శీ%దామని ఎమ్మెల్యే నుండి రాష్ట్ర మంత్రులు ఫోన్లు చేస్తే, నో లిఫ్ట్, కలెక్టర్ అంటే జాంతానై, పైగా పత్రిక విలేకరులంటే ఒళ్ళంతా మంట, వెంట్రుకతో సమానం చూస్తారని ఆయన అన్నారు. మొత్తంగా చెప్పాలంటే ఆయనకు ఆయనే కోర్టు, ఆయన చెప్పిందే న్యాయం, ఆయన చేసిందే వేదం, సదరు ఉన్నత ఉద్యోగి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా వచ్చిన ఎన్.వి దుర్గ ప్రసాద్ నెట్ వర్క్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో భాగంగా మండలాల్లో పని చేసే మండల విద్యాధి కారులు తాను చెప్పి నట్లు వినాల్సిందే. ఏదేని ఉపాధ్యాయుడు, ప్రధాన ఉపాధ్యాయుడు ఏ చిన్న తప్పు చేసిన వేతన చెల్లింపుల్లో, ఆర్థిక పరమైన వేధింపులకు గురి చేయటం ఆయనకు అలవాటు. సుదీర్ఘ సేవలు అందించిన ఉపాధ్యాయులకు దక్కాల్సిన స్కూల్ అసిస్టెంట్, పదోన్నతిని తప్పుడు క్రిమినల్ కేసుతో ముడిపెట్టి అన్యాయం చేయొద్దని కొందరు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేస్తున్నదని ఉపాధ్యాయులు రణవీర్, కె.పద్మజ ఆరోపిస్తూ ఆందోళన ఆవేదన వ్యక్తం చేసారు.




లోక యుక్త లో ఫిర్యాదు...

గత జూన్ 2024 నెలలో నిర్వహించిన ఉపాధ్యాయుల పదోన్నతులలో డీఈవో నిజామాబాద్ ఎల్.వి దుర్గాప్రసాద్ పైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఉపాధ్యాయుల పైన ప్రైవేట్ కేసులు ఉన్నప్పటికినీ ప్రమోషన్ కు అర్హులేనని ప్రభుత్వ జి.ఓ లు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి నా మాటే వేదం, నేను చెప్పిందే శాసనం అంటూ డీఈవో ఎల్.వి దుర్గాప్రసాద్, తనకు ప్రమోషన్ ఇవ్వకుండా గురి చేస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈయనకు పదోన్నతి ఇవ్వాలని నిజామాబాద్ డీఈవో కు హైకోర్టు ఆగస్టు 9న ఆదేశించింది. కానీ తెలంగాణ హైకోర్టు నుండి 6 ఆగస్టు న సదరు ఉపాధ్యాయుడికి పదోన్నతి కల్పించాలని, అందుకు సంబంధించిన హైకోర్టు 45 పేజీలు మెయిల్ వచ్చిన డీఈవో నిజామాబాద్ ఎల్.వి దుర్గాప్రసాద్ నాకు ఏమీ కాపీలు రాలేదని అంటూ దాటవేసే ధోరణి కనబరుస్తున్నారు. సదరు ఉపాధ్యాయుడు 5 ఆగస్టు హైకోర్టులో అప్పీల్ చేసుకోగా ప్రమోషన్ ఇవ్వమని ఆర్డర్ వచ్చింది. కాని డిఈఓ నాపైన వేసిన ఆర్టీఐలు వాపస్ తీసుకుంటేనే పదోన్నతి ఇస్తాను. లేకుంటే ఇవ్వను, ఒకవేల ఇచ్చినా సుదూర ప్రాంతంలో పోస్టింగ్ ఇస్తాను అంటూ తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పైగా కొందరు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై, పెట్టిన ఆర్టీఐ దరఖాస్తులు వాపస్ తీసుకోకపోతే చంపుతామని బెదిరిస్తున్నరని రణవీర్ వాపోయారు. లోకాయుక్తలో నెం.783/2024/బి2 డిఈఓ, బాల్కొండ ఏంఈఓ లా పైనా కేసు నమోదు చేయడం జరిగింది. అయినప్పటికినీ నిజామాబాద్ డీఈవో ఎల్.వి దుర్గాప్రసాద్ పైన తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

పలు సంఘాలు రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు...

నిజామాబాద్ జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతులలో (స్కూల్ అసిస్టెంట్) జరిగిన అవినీతి, అక్రమాలపై డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం.సోమయ్య, టి.లింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.బాలయ్య, కె.ఒమాజీ హైదరాబాదులో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (పాఠశాల విద్య) దేవసేన ను కలిసి ఫిర్యాదు చేసారు.

డిఈఓ దిష్టి బొమ్మ దహనం...

జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో డిఈఓ దిష్టి బొమ్మ దహనం చేసారు. సుమారు 80 వేల పుస్తకాలు గోదాం నుంచి మాయం చేశారనీ వారు ఆరోపించారు.

డైరెక్టర్ కార్యాలయంలో హడల్...

నిజామాబాద్ విద్యా శాఖ అధికారి దుర్గాప్రసాద్, గతంలో పాఠశాల విద్య శాఖలో మొట్ట మొదటి ఉద్యోగం టైపిస్ట్ "లీగల్ వ్యవహారాల కోర్టు డాక్యుమెంట్స్ లో సిద్ధ హస్తులు" ఫేక్ సర్టిఫికెట్స్ లు సంపాదించి అంచలంచెలుగా డి.ఈ. ఓ గా ఎదిగి నట్లు ఆ కార్యాలయంలో "గుస-గుస"లు. పైగా ఈయన అంటేనే డైరెక్టరెట్ లో హడల్ అందరూ సలాంలు చెయ్యాల్సిందే.

ఏసీబీ తో విచారణ జరపించండి...

నిజామాబాద్ డిఈఓ ఉద్యోగంలోకి రాక ముందు ఆయన ఆస్తులు ఎన్ని ఉద్యోగంలో చేరిన తర్వాత ఆస్తులు ఎన్ని తేల్చులంటే ఏసీబి ద్వారా రహస్య విచారణ చెయ్యాలని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఉపాధ్యాయులు, తెలంగాణ రాష్ట్ర డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పి.శంతన్ డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి



అక్షర విజేత,నారాయణఖేడ్ : ప్రపంచంలో అన్ని వృత్తులలో కన్నా గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భావిభారత్ ఉపాధ్యాయుల చేతిలో ఉందని ఉన్నారు , దేశ ప్రధాని అయిన రాష్ట్రపతి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన వారిని ప్రోత్సహించేది ఉపాధ్యాయుడు మాత్రమేనని వారన్నారు. తల్లిదండ్రులు జీవితం ఇస్తే ఉపాధ్యాయులు జీవితం ఎలా నడుచుకోవాలో ఇలా క్రమశిక్షణ ఉండాలనేది నేర్పించిండే ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయులకు జీతాలు సరైన సమయానికి ఇస్తున్నామని తెలిపారు, ఉపాధ్యాయులకు సమస్య ఏదైనా ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, వైస్ చైర్మన్ శంకర్ సెట్, ఎంఈఓ విశ్వనాథం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ పటేల్, రమేష్ చౌహాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టీయు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలో టిఎస్ పిఆర్టీయు ఆధ్వర్యంలో 17 మంది ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉత్తమమైన విద్య బోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఇందులో భాగంగా పిఆర్టియు మండల అధ్యక్షులు భూషణ్, ప్రధాన కార్యదర్శి ఎమ్ఎన్ఓ గంగాధర్, జిల్లా పిజిహెచ్ అధ్యక్షులు మోహన్, పిఆర్టీయు రాష్ట్ర జిల్లా మండల సభ్యులు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బాలునాయక్ శంకుస్థాపన...

అక్షరవిజేత, దేవరకొండ టౌన్ చందంపేట మండలంలో కంబాలపల్లి పీడబ్ల్యూ రోడ్డు నుండి కోరుట్లకి మంజూరైన 80 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బాలునాయక్ శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ప్రజాప్రభుత్వం పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, భాస్కర్, కాజన్ గౌడ్, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలి

-మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో బాల్కొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆయా మండల కేంద్రాల్లో, ఆయా గ్రామాల్లో సందర్శించి పర్యటించి, పరిస్థితులపై ప్రభుత్వ రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ఇతరత్రా వివిధ శాఖల అధికారులతో మండల కేంద్రమైన బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ వేముల ప్రశాంత్ రెడ్డి ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నియోజకవర్గంలో పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్ లు అన్ని సవ్యంగా ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు తెలియజేసారు. నియోజకవర్గంలో అన్ని చెరువులు పూర్తి స్థాయిలో నిండి ఉన్నందున మళ్ళీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు చెరువులను పర్యవేక్షించాలని అన్నారు. పంట నష్టం పై వ్యవసాయ అధికారులు వివరాలు తెలుపుతూ మెండోరా మండలము బుస్సాపూర్ లో సుమారు 40 ఏకరాల్లో గ్రౌండ్ నట్ పంట,మరియు వేల్పూర్ మండలము మోతె లో 10 ఎకరాల్లో వరి, పచ్చల నడకుడా గ్రామంలో 5 ఎకరాల్లో మొక్కజొన్న పంట లకు నష్టం వాటిల్లింది అన్నారు. పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశించారు. పంటలు చేతికొచ్చే సమయం కావున మళ్ళీ వర్షాలు కురిస్తే పంట నష్టం పెరిగే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతము కురిసిన వర్షాలతో బాల్కొండ నియోజకవర్గంలో పెద్దగా ఆస్థి, ప్రాణం నష్టం జరుగలేదని రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, మోర్తాడ్ మండల కేంద్రం మొండి వాగు ప్రవాహంలో ప్రమాదవశాత్తు గల్లంతు అయ్యి చనిపోయిన కామారెడ్డి కి చెందిన రైతు కూలి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. రాబోవు రోజుల్లో ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి ఆర్డీవో రాజగౌడ్, భీంగల్ ఏడి ఏ.శ్రీనివాస రాజు, అన్ని మండల తహశీల్దార్లు, ఇరిగేషన్ డీ.ఈ సురేష్, ఏ.ఈ లు వివిధ వివిధ మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వరూపకు రాష్ట్రస్థాయి పురస్కారం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ?తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. దానిలో భాగంగా గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 12మంది ఉపాధ్యాయులను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. నిజామాబాద్ జిల్లా నుండి గురుకుల ధర్మారంలో పనిచేస్తున్న ఏ.స్వరూప పిజిటి ఇంగ్లీష్ లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా సన్మానం పొందారు. స్వరూప గత ఏడు సంవత్సరాల నుండి ఉత్తమ బోధనతోపాటు పిల్లలకు వినూత్న విధానంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ గేమ్స్ రోల్ ప్లే స్కిట్స్ లుసిడా అండ్ కర్సు హ్యాండ్ రైటింగ్ రూపంలో ప్రవేట్ స్కూల్ కు దీటుగా పిల్లలకు ఉత్తమ బోధన చేసినందుకు రాష్ట్రస్థాయి పురస్కారము అందుకున్నారు. ఆమె భర్త కంచరి రవికుమార్, తెలంగాణ స్టేట్



మోడల్ స్కూల్, నవీపేట్ లో పిజిటి కామర్స్ గా పనిచేస్తున్నారు.

# వినాయక ఉత్సవాలను నిబంధనల ప్రకారం జరుపుకోవాలి

సీఐ నీలం రవి

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**వినాయక నవరాత్రులఉత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో గురువారం మండపాల నిర్వహకులతో సిఐ నీలం రవి ఎస్సై నరేష్ సమావేశం నిర్వహించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకొనవలెను మండపాల నిర్వాహకులు మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని మొదటి నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అల్లర్లు లేకుండా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకొనవలని,రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్లపైన విగ్రహాలు పెట్టకూడదని తెలిపారు. కరెంటు వారి అనుమతి తీసుకోవాలని విద్యుత్ వినియోగంలో నాణ్యతను పాటించాలని,డీజే లకు అనుమతి లేదని, మండపాల వద్ద వినియోగించే స్పీకర్ల వల్ల ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి రాత్రి 10 గంటల వరకు స్పీకర్లు వినియోగించాలని, ఇలాంటి ఇబ్బందులు జరిగిన మండప నిర్వహకుల బాధ్యత వహించాల్సి ఉంటుందని నిబంధనల మేరకు నడుచుకుంటూ ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.



# మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను ఖండించాలి

-జమాత్-ఎ-ఇస్లామి హింద్ మహిళా విభాగం కన్వీనర్ ఖైసర్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : దేశంలో మహిళలు బాలికలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలకు సమాజంలో నైతిక విలువలు లోపించడమే కారణమని జమాత్-ఎ-ఇస్లామి హింద్ మహిళా విభాగం కన్వీనర్ ఖైసర్ ఆంజుం పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ పట్టణంలోని జమాత్ ఇస్లామి కార్యాలయంలో హింద్ మహిళ విభాగం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని మతాల మహిళల కోసం జమాతే ఇస్లాం హింద్ మహిళా విభాగం గళం విప్పు తుందన్నారు. నైతిక విలువలను పెంపొందించేందుకు నెలరోజులపాటు సెప్టెంబరు ఒకటి నుంచి సెప్టెంబర్ 31 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.అత్యాచార ఘటనలు ఎలాంటి కఠిన శిక్షలు విధించిన నిందితులు ఇతర నేరాలు ఆగడం లేదని ఆందోళన వ్యకం చేశారు. పూర్వం ఉమ్మడి కుటుంబంలో బాలబాలికలకు నైతిక విలువలు కుటుంబ పెద్దలు బోధించే వారిని దీంతో సమాజంలో నేరరహితంగా ఉండేదని గుర్తు చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలు కళాశాలలు, విశ్వవిద్యాలయాలు జన సమూహాలు అధికంగా ఉండే ప్రదేశాలలో అవగాహన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపెయిన్ కన్వీనర్ అస్మా జరీన్, నిజామాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అంతుల్ ఫాతిమా, నాజియా ఖానం, నఫీస్ సుల్తానా, హీనా కౌసర్, వసీం కౌసర్, గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు కహి కషన్ పాల్గొన్నారు.

# పార్ట్ టైం టీచర్లను తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలి

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** ఖేడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం టీచర్లు, లెక్చర్లను విధుల నుండి తొలగించి



నందున మా పిల్లలకు సరైన విద్య అందక అన్యాయం జరుగుతుందని, మేము తల్లిదండ్రులుగా అందరం ఏకమై పాఠశాల లో విధుల నుంచి తొలగించిన ఉపాధ్యాయులను, లెక్చరర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి లేదా కొత్త వాళ్ళనైనా తొందరగా విధుల్లోకి తీసుకొని, మా పిల్లల న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సెక్రెటరీ ఇలాంటి దుశ్చర్యలు చేయకుండా సక్రమంగా ఈ సంస్థలను నడపాలని కోరడం జరిగింది.
వీలైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు.లేని యెడల ఈ సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ బంగారు రాజు ,ప్రధాన కార్యదర్శిలు గంగ్వార్ సంజవ్ కుమార్, పుప్పల నరసింహులు,సభ్యులు విష్ణు నాయక్ పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం...




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బీసీ సంఘం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ మల్లయ్యను, బత్తుల సాయిలును సన్మానించారు. బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాముఖ్యత కలదని, విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఉపాధ్యాయులే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాస్కరాచారి,అంజయ్య, బుచ్చయ్య, కోటేశ్వరరావు, రాములు మేస్త్రి, సంతోష్,ప్రకాష్, సత్యం పాల్గొన్నారు.

# ప్రజల మెప్పు పొందే విధంగా క్లినిక్ నడిపించాలి

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**అక్షర విజేత,నారాయణఖేడ్:** ఖేడ్ పరిధిలోని నాగలిగిద్ద మండల కేంద్రంలో డాక్టర్ రుక్మిణి దత్తురాజ్ నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ లైన్ క్లినిక్ ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మేలు కలిగే విధంగా సేవా భావంతో ఆస్పత్రి నడిపించి ప్రజల మెప్పు పొందాలన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసినరు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ ముజామిల్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ విట్టల్ రావు, ఉప సర్పంచ్ బసవరాజ్, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ పటేల్, యువత అధ్యక్షులు దిగంబర్, సోషల్ మీడియా అధ్యక్షులు సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



అక్షర విజేత

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శ్రీ గీత కాన్వెంట్ హై స్కూల్ లో గురువారం అక్షర విజేత విలేకరి సురేష్, ఆర్.టి.ఐ సభ్యుడు పాషా ల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను కరస్పాండెంట్ సాగర్, అక్షర విజేత మండల విలేకరి సురేష్ ఆధ్వర్యంలో సన్మానించి మెమొంటో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సాగర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ మనకు మార్గదర్శకులని, పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్ళినప్పుడు వాళ్లకు ఎంతో ఆనందంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాద్యాయులు భూషణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ఎల్ఓసి

**ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**అక్షర విజేత,నారాయణఖేడ్ : ఖేడ్ నియోజకవర్గం**

శంకరంపేట్ మండల పరిధిలోని గోపని వెంకటాపూర్ గ్రామనికి చెందిన దమ్ము.రాములు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడం వలన ఎల్ వో సి చెక్కుని అందించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబాలకు ఎల్ ఓ సి ఒక వరంల మారింది అన్నారు. దీన్ని లబ్ధిదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకొవలన్నారు.కార్యక్రమం లో ,దమ్ము సాయిలు, ఎం సాయిలు, రమేష్ చౌహాన్, విట్టల్ రెడ్డి, పాల్గొన్నారు.

## లండన్ కిడ్స్‌లో గురుపూజోత్సవం




**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని న్యాల్కల్ రోడ్డులో గల పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా టీచర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మౌనిక మెహెర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలుగా వేషాధారణతో కార్యక్రమాన్ని చక్కగా అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగింత

**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :** మార్గమధ్యలో పోగొట్టుకున్న 18వేల విలువ గల సెల్ ఫోన్ ను నవీపేట్ పోలీసులు గురువారం బధితునికి అప్పగించారు. వివరాల్లోకి వెళ్లితే నాలేశ్వర్ గ్రామానికి చెందిన సాయి కుమార్ జులై 27న నాలేశ్వర్ నుండి తుంగిని ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో 18వేలు విలువ గల సెల్ ఫోన్ ను పోగొట్టుకోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ని కనిపెట్టి అప్పగించారు. నందిపేట్ మండలం తల్వేద గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నుండి రికవరీ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బోర్గి భీమన్న బీఎస్ పి**

**అధ్యక్షుడుఅక్షర విజేత, నారాయణఖేడ్:** ఖేడ్ నియోజకవర్గంలో బి ఎస్ పి తాలూకా అధ్యక్షుడు బోర్గి భీమన్న మాట్లాడుతూ..... భారీ వర్షాల కారణంగా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ఇండ్లు కూలిపోవడం, రోడ్లు కాలువలను తలపిస్తూన్నాయని , వర్షాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాత భవనాలు కూలిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పాలైనారని,క స్థానిక ఎమ్మెల్యే దీనిపై స్పందించి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి



వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించాలి, ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయం అందజేయాలని, అవసరమైతే ప్రభుత్వ పథకం కింద నూతన గృహ నిర్మాణాలు చేపట్టాలని ఖేడ్ తాలూకా బి ఎస్ పి అధ్యక్షుడు బోర్గి భీమన్నగారు డిమాండ్ చేశారు.

# దివ్యాంగులను డిఫరెంట్ ఎబిలిటీ పర్సన్స్ అని పిలవాలి

**-జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ (సివిల్ జడ్జి) పద్మావతి**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దివ్యాంగ పిల్లలను, విద్యార్థులను కించపరచకుండా డిఫరెంట్ ఏబుల్డ్ పర్సన్స్ అని పిలవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి అన్నారు. గురువారం ఉపాద్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల ప్రాంగణంలో కీర్తిశేషులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిఫరెంట్లీ అబ్లెడ్ పర్సన్స్ అన్ని రంగాలలో దూసుకెళు న్నారని, వికలాంగులు సకలాంగులు అనే భేదం లేకుండా సకలాంగుల కంటే పలు క్రీడలలో వికలాంగులే ఉన్నత స్థాయి సాధించారని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా డిఫరెంట్ ఏబుల్డ్ పర్సన్స్ కు అన్ని విధాలుగా చేయూతనందిస్తామని అన్నారు. ఆంధ బాలబాలికలకు మానసిక బాలబాలికలకు అన్ని విధాలుగా విద్య నేర్పుతూ చేయూతనందిస్తున్న స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ సందర్భంగా జాదు రంగనాథ్ చేసిన మ్యాజికల్ టిప్స్ అందరికి వినోదాన్ని పంచాయి. కార్యక్రమానికి వచ్చిన బాలబాలికలు ఉపాధ్యాయులు సిబ్బంది అందరూ జాదూ రంగనాథ్ మెజీక్ చూసి కడుపుబ్బా



నవ్వుకున్నారు. గంటకు పైగా విద్యార్థులను అదితులను తన మ్యాజిక్ ట్రిప్స్ తో కట్టిపడేశారు. వికలాంగ విద్యార్థిని విద్యార్థులు గురువుల వేషధారణలో వచ్చి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. అనంతరం స్నేహ సొసైటీలో పనిచేస్తున్న దివ్యాంగుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న టి. రాజేశ్వరి, ఎం. నాన్సీ మంజుల, ఎన్ లక్ష్మి, సిహెచ్ రమేష్, వి గంగాధర్ తదితర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దివ్యాంగుల పిల్లలు పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సిఈఓ నాగభూషణం, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య ప్రిన్సిపాల్ జ్యోతి లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్ రావు, మానసిక వికలాంగుల పాఠశాల, అందుల ప్రత్యేక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ సేవలు అమోఘం

**20 సంవత్సరాల మట్టి విగ్రహాల పంపిణి సేవలు**

**పర్యావరణ పరిరక్షలో రామకోటి సంస్థ ముందు**

**స్వయంగా తయారుచేసి అందిస్తున్న రామకోటి రామరాజు**

**అక్షర విజేత గజ్వేల్:**గణనాథుని విగ్రహాన్ని మట్టితో తయారుచేసి పూజిస్తే శుభప్రధమని పర్యావరనానికి ఎలాంటి హాని కలగదని కర పత్రాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించి నేడు మట్టి విగ్రహలను అందిస్తున్నారు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. గత 20సంవత్సరాలు భక్తితో మట్టి గణపతులు చేసి వేలాది భక్తులకు ఉచితంగా అందిస్తున్నారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. 20సంవత్సరాల క్రితం 20 విగ్రహాలతో ప్రారంభించారు.గత 20సంవత్సరాల క్రితం 20 విగ్రహాలతో ప్రారంభించి నేడు అంచేలంచెలుగా వేలాది మట్టి గణపతులను అందించడం వారి భక్తికి నిదర్శమం. భగవంతుని సేవా చేసుకోవడం అందరికి సాధ్యం కాదని అది కొందరికే సాధ్యం అని ప్రతి రోజు దైవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నాడు ధార్మిక యువ కెరటం రామకోటి రామరాజు.ప్లాస్టరప్ ప్యారీస్ గురించి కరపత్రాల ద్వారా తెలియజేస్తూప్లాస్టరప్ ప్యారీస్ తో జీవికోటి ప్రమాదం అని వేలాది కర పత్రాలను ముద్రించి ప్రచారాన్ని నిర్వహించి వారికీ తెలిసేలా రామకోటి సంస్థ తెలియజేయడం ఆదర్శనీయం. రామకోటి సంస్థ స్థాపించి 25 సంవత్సరాలు. నాటి నుండి ప్రతి భక్తునిచే రామనామాన్ని లిఖింపజేయడం రామకోటి రామరాజు రామభక్తి నిదర్శనం. భవంతుని సేవ చేయడం అందరికీ సాధ్యం కాదు కొందరికే సాధ్యం అని నేడు రామకోటి రామరాజు తన సేవ ద్వారా నిరూపించుకుంటున్నాడు.



# కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్య**

అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్

జిల్లా లో నిర్మాణంలో ఉన్న కాళోజీ కళాక్షేత్రం పనులలో ఏవైనా అదనపు పనులు ఉంటే వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.గురువారం బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు.ఇప్పటివరకు పూర్తయిన పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. కళాక్షేత్రంలో నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి చేయడంపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి అంతా సిద్ధంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, ఇతర శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఎస్సి, ఎస్టీ, బీసీ, కులఘున వెంటనే చేపట్టాలి,పెరిగిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ అమలు చేయాలి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :తల్లమల్ల హసేన్.మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.ఎస్సి, ఎస్టి, బీసీ వర్గాల విద్య, ఉద్యోగ రాజకీయ భూమి వ్యయసాయ అభివృద్ధి,సంక్షేమం గురించి శ్వేత పత్రం విధుల చేయాలనీ, కులగణ వెంటనే చేపట్టి పెరిగిన జనాభా దామాషా ప్రకారం ఎస్సి రిజర్వేషన్స్ 15%నుండి 25%, ఎష్టి రిజర్వేషన్స్ 6%నుండి 10%, బీసీ రిజర్వేషన్స్ 27%నుండి 50%పెంచాలని, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ అన్నారు ఈరోజు హుజుర్నగర్ లో మాల మహానాడు అత్యవసర సమావేశం లో పాల్గొన్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్ మాటాడుతూ ఇటీవల ఎస్సి, ఎష్టి రిజర్వేషన్స్ గురించి గౌరవ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దేశం లో కొన్ని కులాలు ఆందోళనకు గురిఅయినాయని ఈవిషయం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాలకు సమన్యాయం చేయుటకు ముందుకు రావాలి కులాలను వర్గీకరణ చేయటం వలన న్యాయం జరుగదని ఎవరైతే వెనుకబడిన కులాలు ఉన్నవో వారిని గుర్తించి వారికీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరినారు రిజర్వేషన్స్ శాతం పెంచి, పెంచిన రిజర్వేషన్స్ వెనుక బడిన కులాలకు ఇవ్వాలని, ఉమ్మడి రిజర్వేషన్స్ గ్రూపులుగా విభజన చేయరాదని ప్రభుత్వాన్ని కోరినారు.గత 25 సంవత్సరాలనుండి నుండి 59 ఎస్సి కులాల లో మాదిగ సోదరులు ఎక్కువశాతం ఉద్యోగాలు, మరియు ఎస్సి కార్పొరేషన్ నిధులు, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణి ,



దళిత బంధు పతకం, గురుకుల పాఠశాల, కళాశాల అడ్మిన్స్ 95%, ఎస్సి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను 95% అనుభవిస్తూ మాల సోదరులను బదనాం చేస్తున్నారు వారి తప్పుడు ప్రచారాన్ని రాజకీయ పార్టీలు కొన్ని ప్రజా సంఘాలు నమ్ముచున్నారు.ఈ విధానం మంచిది కాదు అన్నారు. ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్స్ అమలు కోసం మాలమహానాడుతో మాదిగ సోదరులు కలిసి ఉద్యమాలు చేయాలనీ కోరినారుఈ సమావేశం లో మాలమహానాడు హుజుర్నగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ ఇట్టమళ్ళ శ్రీనివాస రావు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ గ్రంధాలయ చైర్మన్ ఇట్టమల్ల బెంజిమెన్ మాల మహానాడు రాష్ట్ర కమిటీ మెంబెర్ వీసం రాములు ఇట్టమల్ల రామకృష్ణ ఇట్టమల్ల విమెన్ తదితరులు పాల్గొన్నారులి

# నీతి నిజాయితీకి మారుపేరు కమ్యూనిస్టు యోధుడు మర్రి పెల్లి వెంకయ్య

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:నీతి నిజాయితీకి మారుపేరు తన జీవితాంతం నికార్సైన అయినా కమ్యూనిస్టు యోధుడిగా మర్రి పెల్లి వెంకయ్య జీవించారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు,సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మర్రి పెల్లి వెంకయ్య(80) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ చీదెళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదేళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మర్రిపెల్లి వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు.చదువు,సంధ్య లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. చీదెళ్ళ గ్రామంలో అనేక నిర్బంధాలు,ఆటంకాలు, శత్రువుల దాడులు వచ్చిన వాటిని తిప్పి కొట్టడంలో వెంకయ్య ముందు ఉండేవాడని అన్నారు. శత్రువుల బారి నుండి కమ్యూనిస్టు పార్టీని,కార్యకర్తలను కాపాడడంలో వెంకయ్య చూపిన తెగువ మరువలేనిది అన్నారు. గ్రామంలో దొరలు, భూస్వాములు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దొరలకు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలుచేశారని అన్నారు.భూస్వాములు మరిపెల్లి వెంకయ్య పై అనేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన అదరకుండా, బెదరకుండా జైలు జీవితాన్ని గడిపారని అన్నారు.తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడు మరిపెల్లి వెంకయ్య అన్నారు.తన కుటుంబాన్ని మొత్తంకమ్యూనిస్టు పార్టీలో ఉంచడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. తన పెద్ద బిడ్డకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పేరు తన కుమారుడికి కమ్యూనిస్టు యోధుడు కొండపల్లి సీతారాములు పేర్లు పెట్టాడనిఅన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాక కమ్యూనిస్టు యోధుడిగా నిలబడి ఆ గ్రామ ప్రజల మన్నుల చొరగొన్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు వెంకయ్య అన్నారు. ఈ అంతిమ యాత్రలో ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.సిపిఎం మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిన్నపంగి నరసయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్ రెడ్డి,నాయకులు కొండమీది రాములు,జంపాల స్వరాజ్యం, వజ్జ శ్రీనివాస్ వెన్న వెంక రెడ్డి చినపంగి లచ్చయ్య గుడిపూడి వీరయ్య చినపంగి వెంకన్న పొదిల వెంకన్న రాయిశెట్టి తిరపయ్య కొండమీది మల్సూరు ఇంద్ర పెల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉద్యోగుల ఆందోళన

అక్షర విజేత రాజేంద్రనగర్రాజేంద్ర నగర్ జీహెచ్ఎంసీ ఉద్యోగులు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన చేశారు. డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తమను వేధిస్తున్నారని ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆరోపించారు. బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్స్పెక్టర్లు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తమ విధుల విషయంలో కొంతకాలంగా డీసీ వేధిస్తున్నారని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఉన్నా ఆయన తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.సక్రమంగా సమయ వేళల పనిచేయమంటే నాపై ఆరోపణలు: డిప్యూటీ కమిషనర్ రవికుమార్ సమయానికి వచ్చి విధులు నిర్వహించమంటే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ స్పష్టం చేశారు. కొందరు ఉద్యోగులు ఇష్టారాజ్యంగా సమయపాలన లేకుండా విధులుకు వస్తున్నారని, ఈ విషయంలో తాను ప్రశ్నిస్తే ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు ఉద్యోగులు సరిగా పనిచేయకపోవడంతో తాను ఇదివరకే మెమోలు జారీ చేశానని ఆయన వాటిని మీడియాకు చూపించారు. సమయ పాలన పాటించాలని తాను ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు డీసీ రవికుమార్ విజ్ఞప్తి చేశారు. కొందరు ఉద్యోగ సంఘాల నేతలు మిగతా వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాను ఎవరినీ ఇబ్బంది. పెట్టడం లేదని కమిషనర్ స్పష్టం చేశారు.



# రేషన్ కార్డు లేని వారు స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలి

## నేడు పాపన్నపేటలో వ్యవసాయ శాఖ దరఖాస్తుల స్వీకరణ

## అగ్రికల్చర్ ఏఈఓ రజిత



అక్షరవిజేత,పాపన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేటలో రేషన్ కార్డు లేక పంట రుణమాఫీ కానీ వారు స్వీయ ధ్రువీకరణ పత్రంతో పాటు కుటుంబకుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు శుక్రవారం ఉదయం 9:30 ని.కి పాపన్నపేట గ్రామ పంచాయతీకి స్వయంగా హాజరై వివరాలు అందజేయాలని అగ్రికల్చర్ ఏఈఓ రజిత తెలిపారు. రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ లిస్టులో ఉన్న వారందరూ ఖచ్చితంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి వివరాలు అందజేసి, వ్యవసాయ అధికారులకు సహకరించాలని రజిత విజ్ఞప్తి చేశారు.

# పాపన్నపేట ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్



అక్షరవిజేత, పాపన్నపేట పాపన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విష్ణువర్ధన్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. వెల్దుర్తి మండలం నుంచి పాపన్నపేటకు ఇటీవల బదిలీపై వచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విష్ణువర్ధన్ బాధ్యతలను చేపట్టారు.

# చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు



అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేటలోని విపంచి కళ నిలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజి మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ.. 500 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామన్నారని నేటికీ ఇవ్వడం లేదని, తొందరగా తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

# అనారోగ్యంతో కార్పొరేటర్ మృతి



అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ కాజిపేట్ 61 వ డివిజన్ కార్పొరేటర్అనారోగ్యంతో ఎలకంటి రాములు గురువారం రోజున ,గత కొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రాములు చికిత్స పొందుతూ హైదరాబాద్ నిమ్స్ లో మృతి చెందారిని ప్రకటనలో తెలిపారు

# సత్యనారాయణ క్లినిక్ మెడికల్ జనరల్ స్టోర్స్ సీజ్



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :సూర్యాపేట్ కేంద్రంలో సత్యనారాయణ క్లినిక్ ను సీజ్ చేసిన డిఎంహెచ్వో కోట చలం గురువారం తనిఖీలు నిర్వహించారు సరైన పత్రాలు లేకపోవడంతో... అధికార బృందం సీజ్ చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డా.చంద్రశేఖర్ప్రోగ్రాం అధికారి అనిత అధికారులు ఉన్నారు

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ప్రాణ నష్టం

అక్షర విజేత సిద్దిపేటప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఖమ్మంలో ప్రాణ




నష్టం, ఆస్తి నష్టం వాటిల్లిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం నుంచి 200 క్వింటాళ్ల బియ్యం, 2000 నిత్యవసర వస్తువుల కిట్లు, కూరగాయలు ప్రత్యేక వాహనంలో ఖమ్మం జిల్లాకు ఆయన పంపించారు. ప్రభుత్వ మొద్దు నిద్ర వల్లనే ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో అపార నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం వరద బాధితులు ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :ఈనాడు ఆఫీస్ ముందు




గల రాజు పార్కు వద్ద గంజాయి అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు.భోగ చరణ్ తండ్రి గోవర్ధన్ వయసు 28 సంవత్సరములు కులం పద్మశాలి అన్న దొరై నగర్ సూర్యాపేట 2చిలక రాజు సందీప్ తండ్రి జానయ్య వయసు 24 సంవత్సరములు కులము చాకలి జై జై నగర్ సూర్యాపేట 3 గట్టు తరుణ్ తండ్రి దేవుల వయసు 17 సంవత్సరములు రాజీవ్ నగర్ సూర్యాపేట. ముగ్గురు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్లోని అరకు నుండి గుర్తు తెలియని వారి నుండి గంజాయిని కొనుక్కొని వచ్చి అట్టి గంజాయిని సూర్యాపేటకు తీసుకువచ్చి 2 %ఖ+% అమ్మటానికి ఈనాడు ఆఫీసు ముందర గల రాజీవ్ పార్కు వద్ద అమ్ముదామని అనుకుంటుండగా గంజాయిని స్వాధీనం చేసుకుని సూర్యాపేట పట్టణ పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుపేదలకు వరం ఎల్ఓసి

అక్షర విజేత,నారాయణఖేడ్ : ఖేడ్ నియోజకవర్గం

శంకరంపేట్ మండల పరిధిలోని గోపని వెంకటాపూర్ గ్రామనికి చెందిన దమ్ము.రాములు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడం వలన ఎల్ వో సి చెక్కుని అందించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబాలకు ఎల్ ఓ సి ఒక వరంల మారింది అన్నారు. దీన్ని లబ్ధిదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకొవలన్నారు.

# ట్రైన్ లో పోగొట్టుకున్న సొమ్ము అప్పగింత

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పోగొట్టుకున్న సొమ్మును తిరిగి అప్పింగించిన రైల్వే పోలీసులు. రైల్వే ఎస్ఐ సాయి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన అరబిందో ఫార్మసీ మేనేజర్ గా పనిచేస్తున్న కడపకు చెందిన శ్రీధర్ రెడ్డి రాయల సీమ ఎక్స్ప్రెస్ నందు కడప నుండి బేగంపేట్ కు ప్రయాణించి గురువారం ఉదయం 7 గంటలకు తను దిగవలసిన బేగంపేట్ నందు దిగి వెళ్ళిపోయినాడు. ట్రెయిన్ వెళ్లిన తరవాత అతనితో పాటు ఒక బ్యాగ్ అందులో 2.20 లక్షల రూపాయలు ట్రైన్ లో మరచి పోయాడు. వెంటనే తనకు తెలిసిన వాళ్ళతో రైలు మధత్ కు ఫోన్ చేయగా మా ఐజిపి, ఎస్.పి మడం ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వెంటనే ఆర్.పి.ఎఫ్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డిని అలెర్ట్ చేయగా వెంటనే స్పందించి ట్రైన్ మొత్తం చెక్ చేసి అతను వదిలేసిన బ్యాగ్ ను, మొత్తం డబ్బులను అతనిని పిలిపించి ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన రైల్వే పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలియచేసినారు.




# మట్టి వినాయకులను పూజించి పర్యావరణం కాపాడాలి

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి : మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణసూర్యాపేట పట్టణ ప్రజలు వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మట్టి వినాయకులతో పండుగను జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బుధవారం నాడు సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కెమికల్స్ వాడిన వినాయకులను చెరువులో నిమజ్జనం చేస్తే చెరువు నీరు కలుషితం అవుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, బైరు శైలేందర్, నాయకులు ఆకుల లవకుశ, జ్యోతి కరుణాకర్, సుంకరి రమేష్, మున్సిపల్ ఇఇ మేళ్లచెర్వు కిరణ్, ఆర్ వొ కళ్యాణి , సీనియర్ అసిస్టెంట్ మాధవి, గౌసుద్దిన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# మరణం లోను మానవత్వం చాటిన సంపత్

## ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్రాల దానం

అక్షర విజేత:చిగురుమామిడి ప్రతినిధి:నేను నా కుటుంబం క్షేమంగా ఉంటే చాలు అనుకునే ఈ రోజుల్లో కూడా మానవత్వం బతికుందని నిరూపించాడు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని సంపత్(40) గురువారం రాత్రి ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు.సంపత్ భార్య అంజలి ఇద్దరు కుమారులతో రోజు వారి కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు.గురువారం ఉదయం 3.30 గంటల సమయంలో ఛాతీలో తీవ్ర నొప్పితో అస్వస్థతకు గురికావడంతో హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి 108 అంబులెన్స్ లో తీసుకెళ్లారు,ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించాడని



వైద్యులు తెలిపారు.అనంతరం తన కోరిక మేరకు తన నేత్రాలను ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి వారి ఆధ్వర్యంలో నేత్రాలను దానం చేశారు.ఇంతటి శోకసంద్రంలో కూడా సంపత్ కళ్ళను దానం చేసే నిర్ణయానికి కుటుంబం కూడా అనుమతి తెలపడంతో గ్రామ ప్రజలు,బంధువులు కన్నీరుమున్నీరుగా ఏడుస్తూ వారి నిర్ణయానికి అభినందించారు.సంపత్ కూలీ పనులు చేసి కుటుంబ జీవనాధారమైన తన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

# నల్లగొండ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక.

## అధ్యక్షులు గా పులి మామిడి మహేందర్ రెడ్డి.

## ప్రధాన కార్యదర్శి గా గాదె రమేష్ ల ఏకగ్రీవ ఎన్నిక.

అక్షర విజేత, నల్లగొండ బ్యూరో చీఫ్ :నల్లగొండ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్ లో సీనియర్ జర్నలిస్టు ఫహీమొద్దీన్ అధ్యక్షతన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా పులిమామిడి మహేందర్ రెడ్డి ( ఆంధ్రజ్యోతి ), ప్రధాన కార్యదర్శిగా గాదె రమేష్ ( దిశ ) శాశ్వత గౌరవ అధ్యక్షులుగా ఫహిముద్దీన్ ( సియాసత్ ), గౌరవ సలహాదారులుగా కోటగిరి దైవా ధీనం, గార్లపాటి కృష్ణారెడ్డి, గుండగోని జయశంకర్, ఏచూరి భాస్కర్, ఉపాధ్యక్షులుగా, శేషు ( ఇండియన్ ఎక్స్ ప్రెస్ ), కిరణ్ రెడ్డి ( ఐ న్యూస్ ), కోటగిరి రామకృష్ణ( 99 టీవీ ), రవిశంకర్ (హాన్స్ ఇండియా), అశ్వక్ అహ్మద్ ( ఎతాహ్మద్ ), రెడ్డిపల్లి యాదగిరి ( ఐబిసి ), జూలకంటి అశోక్ రెడ్డి( టీవీ5 ), కార్యదర్శిగా జిల్లా యాదయ్య ( ప్రజాపక్షం ), శివప్రసాద్ ( ఆంధ్రప్రభ ), శ్రీనివాస్ ( నమస్తే తెలంగాణ ), శ్రీనివాస్ ( డెక్కన్ క్రానికల్ ), శ్రీనివాస్ రెడ్డి ( సాక్షి ), పాలకూరి శేఖర్ ( ఐ బి సి ), కంది వేణు ( ఎక్స్ ప్రెస్ ) ఫోటోగ్రాఫర్, భాస్కర్ ( ఎన్ టీవీ ), ప్రచార కార్యదర్శిగా ఉబ్బని సైదులు ( ఆంధ్రజ్యోతి ), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సల్వాది జానయ్య ( జీ న్యూస్ ), గుండాల యాదగిరి ( నమస్తే తెలంగాణ ), కోశాధికారిగా దండంపల్లి రవికుమార్( మన తెలంగా ణ ), సాంస్కృతిక కార్యదర్శిగా కంది భజరంగ్ ప్రసాద్ ( సాక్షి ), క్రీడల కార్యదర్శిగా మధు ( జనం సాక్షి ) మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు



గా ఎన్నికైన వారిలో వివిధ పత్రికలు, ఛానల్స్ కు చెందిన జర్నలిస్టులు మదనాచారి, పి. అశోక్ కుమార్, ఎం. శోభన్ బాబు, దొటి శ్రీనివాస్, యాదగిరి, దున్న ప్రేమ్, ఉపేందర్, మల్లేష్, సలీం, శ్రీనివాస్, వెంకటే శ్వర్లు, కత్తుల యాదయ్య, సోమ చంద్రశేఖర్, విజయ్, సత్యం, రాం ప్రసాద్, లింగయ్య, సయ్యద్, మధు, టి ఆర్ 9 మధు, ముచ్చర్ల శ్రీనివాస్, గుడిపాటి శ్రీనివాసులు, రాజు, శ్రీధర్ కత్తుల హరి, బోగరి రామకృష్ణ, జాజాల కృష్ణ తదితరులు ఉన్నారు. కాగా ఈ సమావేశానికి హాజరైన టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్, ఆంధ్రజ్యోతి బ్యూ రో ఇన్చార్జ్ చల్లా సాంబశివరెడ్డి, సాక్షి బ్యూరో గణేష్, ఐబీసీ ఎండి ఏచూరి భాస్కర్, సిటీ కేబుల్ ఎండి మామిడి దుర్గాప్రసాద్, భూపతి రాజు తదితరులు హాజరై మాట్లాడారు. సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కా రంతో పాటు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణంతో పాటు పలు అంశాలను చర్చించారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో సత్కరించారు. సమావేశంలో వివిధ పత్రిక లు, చానల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.